# DD9 వార్త

తెలుగు దినపత్రిక

శుక్రవారం, జనవరి 2, 2026




7 లో

## సమిష్టిగా రోడ్డు ప్రమాదాలను నియంత్రిద్దాం

- ట్రాఫిక్ రూల్స్ వాహనదారుల, ప్రజలు పాటించాలి
- పెద్ద ఎత్తున అవగాహన ప్రజలకు కల్పించాలి
- జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం పోస్టర్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ప్రతి ఒక్కరు సహకరించాలి



8 లో

సింగరేణి

# అద్దె భవనాల దందా

- గుడ్ విల్ పేరిట లీజుకి ఇచ్చిన ఘనులు
- నెలవారి అద్దె చెల్లింపులు అంతంత మాత్రమే
- సింగరేణి ఆదాయానికి భారీగా గండి..
- నిర్లక్ష్యం నీడన యాజమాన్యం

మణుగూరు ఏరియా ప్రకాశవనం (పీవీ) కాలనీ ప్రాంతంలో రామాలయం ఎదుట ప్రక్కన గల కొన్ని సింగరేణి అద్దె భవనాలు అధికారుల నిర్లక్ష్యం వల్ల సింగరేణి ఆదాయానికి గండిపడుతుందని తెలుస్తోంది. నెలవారి కిరాయి చెల్లింపుల్లో అవకతకులు జరుగుతున్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కొన్ని భవనాలు సింగరేణికి సంబంధించినవి కాగా.! అదే ప్రాంతాల్లో కొందరు ప్రైవేటు వ్యక్తులు వేరే భవనాల నిర్మించుకొని వ్యాపారాలు నెరవేరుస్తున్నప్పటికీ సింగరేణి అధికారులు వాటి వైపుగా ఎందుకు కన్నెత్తి చూడడం లేదో అర్థం కాని పరిస్థితులు నెలకొన్నాయి. ఆ ప్రాంతంలో గల వెంకటేశ్వర స్వామి ఆలయం, రామాలయం, అయ్యప్ప స్వామి టెంపుల్ దగ్గర గల సుమారు 30 దుకాణాలను సంస్థ ఆధీనంలో ఉన్నాయి. వీటిని ఆలయ అభివృద్ధి కోసం కొందరికి కేటాయించడంతో వారు కాస్త సొంత పెత్తనాలు చలాయిస్తూ సంస్థకు భారీగా నష్టం తీసుకువస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పలుమార్లు ఈ విషయంలో కార్మిక సంఘాలు తెలియజేసినప్పటికీ అధికారులు చూసి చూడనట్లుగానే వ్యవహరించారని కార్మిక సంఘం నాయకులు చెప్పుకొస్తున్నారు. ఆలయాల అభివృద్ధికి కేటాయించాల్సిన సంస్థ సొమ్మును పక్కదారి పట్టిస్తూ కొందరు జేబులో వేసుకుంటున్నారని సమాచారం.

**-మణుగూరు, డిడి9 వార్త**

## గిరిజన కుటుంబాలకు రెడ్ క్రాస్ అండ

- రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో పేద గిరిజనులకు సామాగ్రి పంపిణీ
- రూ.10 లక్షల విలువైన రగ్గులు, టార్పాలిన్లు, డ్రెస్ మెటీరియల్ పంపిణీ
- కలెక్టర్ జితేష్ వి.పాటిల్ చేతుల మీదుగా గిరిజనులకు పంపిణీ
- ఏజెన్సీలో రెడ్ క్రాస్ సంస్థ సేవలు మరువ లేని-జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

4 లో



## సీఐ స్టైలే వేరు

- భద్రాచలం 'డైనమిక్' సీఐ నాగరాజు
- కూల్ అండ్ కామ్.. కానీ విధుల్లో మాత్రం 'సింగం'..
- నేరగాళ్లకు సింహస్వప్నం... బాధితులకు భరోసా.. సీఐ నాగరాజు ప్రత్యేక శైలి



12 లో

## డెడ్ లైన్‌లోగా పూర్తయ్యేనా?

- నిర్లక్షపు నీడను వీడని పనులు
- ఆర్ డబ్ల్యూ ఎస్ పనులైతే అధ్వానమే..
- పెరుగుతున్న భక్తులరద్దీ
- మంత్రుల ఆదేశాలు గాలికేనా..?

10 లో

## కొత్త ఏడాది కొత్త పాలన దిశగా మారాలి

కొత్త ఏడాది వచ్చిందంటే ప్రభుత్వాలకూ ఒక కొత్త పరీక్ష మొదలవుతుంది. ప్రజల ముందు మరోసారి ప్రశ్న నిలబడుతుంది. "ఈ ఏడాది కూడా పథకాల కాగితపు వెలుగులేనా.? లేక నిజమైన అభివృద్ధి దీపాలా?" అనే సందేహం గట్టిగా వినిపిస్తోంది. ప్రజలు కోరుకుంటున్నది పథకాలు, పైసల వర్షం కాదు పనివాటం. ఉద్యోగ అవకాశాలు, వృత్తి నైపుణ్యాలు, ఉపాధి భద్రత ఇవే కొత్త తెలంగాణకు కావలసిన అసలు సంక్షేమం. విద్యారంగం ఈ మార్పుకు పునాది. గ్రామ పాఠశాలలు మళ్లీ గర్వ కారణాలుగా మారక పోతే రేపటి రాష్ట్రానికి గట్టి బాటలు ఉండవు. రైతుకు ఎకరాకు ఇచ్చే సహాయాలకన్నా పంటకు ధరల భద్రతే కావాలి.. ఇక లా అండ్ ఆర్డర్ మెరుగుపడితేనే ప్రజలకు చట్టాలపై నమ్మకం పెరుగుతుంది.. పథకాల రాజకీయాల నుంచి ప్రజల జీవిత రాజకీయాల వైపు అడుగు వేస్తే ఇది కొత్త పాలన కాదు, కొత్త యుగానికి మొదటి పేజీ అవుతుంది.

- ప్రజల కోసం మారాల్సిన ప్రభుత్వ అజెండా..
- పథకాల పేరుతో పబ్బం కాదు అవసరాల ఆధారంగా పాలన కావాలి..
- విద్యే భవిష్యత్తు పాఠశాల నుంచే ప్రభుత్వ విప్లవం మొదలవ్వాలి..
- పేదల సంక్షేమం కాదు పేదల సాధికారతే లక్ష్యంగా మారాలి
- రైతు బతుకు మారితేనే రాష్ట్ర ఆర్థిక పునాదులు బలపడతాయి..
- లా అండ్ ఆర్డర్‌ను తినేస్తున్న వ్యవస్థలు రూపుమాపాలి..





4 లో

# మేడారం ట్రస్టుబోర్డుచైర్ పర్సన్ గా ఇర్ప సుకన్య..?!!

- కమిటి సభ్యులు సైతం మహిళలె,,
- చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో సంచలనం,,
- రెండు రోజుల్లో దేవాదాయ కమీషనర్ వెల్లడించె అవకాశం
- మహిళలకు ప్రభుత్వం పెద్దపీట,,,
- హర్షంవ్యక్తం చేస్తున్న తాడ్వాయి,, కాలనీ ప్రజలు,,
- మంత్రి సీతక్క కృషి ఎంతొ ఉంది

**ఏటూరునాగారం క్రైం**
**డిడి9 వార్త జనవరి 01**

మహిళలను ముందుకు నడిపిస్తు అన్నిరంగాలలో చైతన్యం చెయాలని కాంగ్రేసు ప్రభుత్వం నిశ్చయించింది ఈక్రమంలో మేడారం ట్రస్టుబోర్డు చైర్మెన్ పదవి కమీటిని నియమించె అవకాశాలు దగ్గరగా వచ్చాయి ఇందులో భాగంగా చైర్ పర్సన్ గా తాడ్వాయి ఎస్టికాలనికి చెందిన ఇర్పసుకన్యసునీల్ దొర ను ప్రభుత్వం ఎన్నికచేసినట్లు తేల్సింది ప్రభుత్వం నుంచి ఆదేశాలు సైతం దేవాదాయ కమీషనర్ కు వెల్లినట్లు సమాచారం, అంతెకాకుండా ఆ కమిటిలో మిగతా సభ్యులను సైతం మహిళలనె ఏర్పాటు చేసి నియమించి దేవాదాయ కమిషనర్ ను ఆదేశిస్తు ప్రభుత్వం సిఫారస్సు చేసినట్లు, రెండు మూడురోజులలో ఆదేశాలను వెల్లడించనున్నట్లు తెల్సింది, అంతెకాకుండా ఈకమిటిలో సభ్యులు కూడా మహిళలనె నియమించినట్లు సమాచారం మంత్రిసీతక్క కృషి ఎంతొ ఉందని కాంగ్రేసు శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, తాడ్వాయి ప్రజలు హర్షంవ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనప్పటికి ఇదిచరిత్రాత్మకమనె చెప్పవచ్చును,





## నూతన డీపీఓనినీ మర్యాద పూర్వకంగా కలిసి ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్

**ఖమ్మం,జనవరి 01,(డీడీ9 వార్త):**

ఖమ్మం జిల్లా నూతన జిల్లా పంచాయతీ అధికారిగా టి.రాంబాబు బాధ్యతలు స్వీకరించారు. గురువారం జిల్లా ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్ నూతన జిల్లా పంచాయతీ అధికారి రాంబాబును మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి,ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలో డీపీఎం నరేష్,అధ్యక్షులు చెన్నారవు అన్ని మండలాల కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గున్నారు.

# భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న సినీ నటుడు కిరణ్ అబ్బవరం

- కొత్త ఏడాది వేళ ప్రత్యేక పూజలు

**భద్రాచలం, జనవరి 1 (డిడి9 వార్త)**

ప్రముఖ యువ హీరో కిరణ్ అబ్బవరం నూతన సంవత్సర వేళ భద్రాద్రి రామయ్యను దర్శించుకున్నారు. గురువారం ఉదయం భద్రాచలం చేరుకున్న ఆయన కుటుంబ సమేతంగా శ్రీ సీతారామ చంద్రస్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రధాన ఆలయంతో పాటు ఉపాలయాల్లోని స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు కిరణ్ అబ్బవరానికి వేద ఆశీర్వచనం అందించి, స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు.



విజయాల పరంపరలో 'రాజా వారు'

2019లో "రాజా వారు రాణి గారు" చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైన కిరణ్ అబ్బవరం, అతి తక్కువ సమయంలోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. "SR కళ్యాణమండపం" చిత్రంతో మాస్ ప్రేక్షకులకు చేరువైన ఆయన, ఆ తర్వాత "సమ్మతమే", అల్లు అరవింద్ సమర్పణలో వచ్చిన "వినరో భాగ్యము విష్ణు కథ" వంటి చిత్రాలతో వరుస విజయాలను అందుకున్నారు. యాక్షన్ ఎంటర్‌టైనర్ "మీటర్", వినోదాత్మక చిత్రం "రూల్స్ రంజన్"లతో వైవిధ్యతను చాటుకున్నారు.

**రచయితగానూ రాణిస్తూ..**

కేవలం నటుడిగానే కాకుండా కథ, స్క్రీన్ ప్లే, డైలాగ్ రచయితగా కిరణ్ అబ్బవరానికి మంచి పేరుంది. 2024లో విడుదలైన "K.A" భారీ విజయాన్ని నమోదు చేయగా, 2025లో వచ్చిన "చెన్నై లవ్ స్టోరీ" ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ క్రమంలోనే కొత్త ఏడాదిలో మరిన్ని మంచి ప్రాజెక్టులతో ప్రేక్షకుల ముందుకు రావాలని ఆకాంక్షిస్తూ ఆయన భద్రాద్రి రాముడి ఆశీస్సులు తీసుకున్నారు. హీరోను చూసేందుకు అభిమానులు ఆలయ పరిసరాల్లో సందడి చేశారు.

## భద్రాచలం సర్పంచ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన 'ఆదివాసీ టాప్10 టీమ్'

**భద్రాచలం, జనవరి 1 (డిడి9 వార్త)**

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం గ్రామ పంచాయతీ సర్పంచ్ పూనం కృష్ణ దొరను 'ఆదివాసీ టాప్10 టీమ్' సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక సర్పంచ్ నివాసంలో ఆయనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా టీమ్ సభ్యులు సర్పంచ్‌కు శాలువా కప్పి, పూలబొకే అందజేసి ఘనంగా సత్కరించారు. రాబోయే ఏడాదిలో గ్రామాభివృద్ధిలో మరిన్ని విజయాలు అందుకోవాలని వారు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసీ టాప్ 10 టీమ్ ప్రతినిధులు నూప అనిల్, పూసం శ్రీను, బాడిస వెంకటేశ్వర్లు, కంగాల కోటేశ్వరరావు, తుర్రం అర్జున్, తుర్రం అశోక్, వెంకట పురుషోత్తం, ఊకె లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# అధికారుల సమన్వయంతోనే భద్రాచలం అభివృద్ధి

- సర్పంచ్ పూనెం కృష్ణ దొర
- ఐటీడీఏ పీవో, సబ్ కలెక్టర్, ఎమ్మెల్యేలను కలిసిన నూతన పాలకవర్గం
- నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, అభివృద్ధిపై చర్చించిన సర్పంచ్ కృష్ణదొర

**భద్రాచలం, జనవరి 1 (డిడి9 వార్త):**

భద్రాచలం మేజర్ గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం పట్టణ ప్రగతే ధ్యేయంగా అడుగులు వేస్తోంది. గురువారం నాడు నూతన సర్పంచ్ పూనెం కృష్ణదొర నేతృత్వంలో ఉప సర్పంచ్ రత్నం కవిత మరియు వార్డు సభ్యులు నియోజకవర్గ స్థాయి ఉన్నతాధికారులను, ప్రజాప్రతినిధులను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూనే, పట్టణ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు.

**ఉన్నతాధికారులు, ఎమ్మెల్యేతో భేటీ**

సర్పంచ్ కృష్ణదొర బృందం తొలుత ఐటీడీఏ పీవో బి. రాహుల్‌ను, అనంతరం భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్టను వారి కార్యాలయాల్లో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. భద్రాచలం పట్టణంలోని మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం మరియు ప్రజా సమస్యల పరిష్కారంలో తమకు పూర్తిస్థాయి సహకారం అందించాలని ఈ సందర్భంగా పాలకవర్గం విజ్ఞప్తి చేసింది.

**సర్పంచ్‌కు సబ్ కలెక్టర్ ఘన సన్మానం**

ఈ పర్యటనలో భాగంగా భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట నూతన సర్పంచ్ పూనెం కృష్ణదొరను ప్రత్యేకంగా అభినందించారు. తన ఛాంబర్‌కు వచ్చిన సర్పంచ్‌ను శాలువాతో సన్మానించి, కొత్త ఏడాదిలో ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపి, ఆదర్శవంతమైన పాలన అందించాలని సూచించారు.





**సమష్టి కృషితోనే మార్పు: సర్పంచ్ కృష్ణదొర**

అనంతరం సర్పంచ్ పూనెం కృష్ణదొర మాట్లాడుతూ.. "భద్రాచలం పట్టణాభివృద్ధి కేవలం పాలకవర్గంతోనే సాధ్యం కాదు. ఐటీడీఏ పీవో, సబ్ కలెక్టర్, మరియు ఎమ్మెల్యే గారి సహాయ సహకారాలు, అధికారుల సమన్వయం ఉన్నప్పుడే పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లగలం" అని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ మొదటి ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రత్నం కవిత, పంచాయతీ వార్డు సభ్యులు మరియు వివిధ పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంగపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకుల పుట్టినరోజు వేడుకలు

**మంగపేట,జనవరి 01డీడీ9 వార్త**

మంగపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పిల్లలమర్రి వేణు ఆధ్వర్యంలో ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య,మరియు బిఆర్ఎస్ పార్టీ యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష నాగ రమేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి, శాలువాలతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగపేట పీఏసీఎస్ చైర్మన్ తోట రమేష్,తాటి కృష్ణయ్య,యలవర్తి శ్రీనివాసరావు,పిల్లలమర్రి వేణు, కూకట్ల శ్రీను,పూసల నరసింహారావు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# గిరిజన అభివృద్ధికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

- **ఐటిడిఏ పీఓ బి.రాహుల్ పిలుపు**



**భద్రాచలం, జనవరి 01 (డిడి9 వార్త)**

2025 సంవత్సరానికి వీడ్కోలు పలికి 2026వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా గిరిజన సంక్షేమం, వారి సర్వతోముఖాభివృద్ధికి అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి సమన్వయంతో పనిచేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ పేర్కొన్నారు. గురువారం నాడు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తన చాంబర్లో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పీఓ రాహుల్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలతో సత్కరించి పూల బొకేలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో నివసిస్తున్న కుటుంబాలకు విద్య, వైద్యం, మౌలిక వసతుల పరంగా మరింత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఉపాధ్యాయులు గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలని, వైద్యాధికారులు గిరిజనులకు నాణ్యమైన వైద్య సేవలు తప్పనిసరిగా అందించాలని తెలిపారు. అలాగే ఐటిడిఏ, రెవెన్యూ శాఖలు, గిరిజన సంఘాల ప్రతినిధులు గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనలో అధికారులకు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు. అనంతరం టీఎన్జీవో మరియు ఉపాధ్యాయుల 2026 సంవత్సర క్యాలెండర్‌ను పీఓ బి.రాహుల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిడి ట్రైబల్ వెల్ఫేర్, ఆర్సీఓ గురుకులం, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్, ఏడీఎం హెచ్వో, మొబైల్ కోర్టు, పిఎంఆర్సి, గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులు, టీఎన్జీవో, రెవెన్యూ, టస్రా యూనియన్ అధికారులు, ఎంఎస్ఎంఈ యూనిట్ మహిళలు, ఐటిడిఏ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఆర్సీఓ గురుకులం అరుణ కుమారి, డీఎంహెచ్వో తుకారం నాయక్, భద్రాచలం సర్పంచ్ పూణెం కృష్ణదొర, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ వీరు నాయక్, మేనేజర్ ఆదినారాయణ, తహసీల్దార్, జిపిఈఓ శ్రీనివాస్, ఐటిడిఏ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రోడ్ సేఫ్టీ మంత్ ప్రారంభం

**భూపాలపల్లి జనవరి 1 ( డిడి 9 వార్త )**

భూపాలపల్లి డిపోలో రోడ్ సేఫ్టీ మంత్ 2026 ను గురువారం నాడు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సద్దాని ముఖ్య అతిథిగా హాజరై, డిపో ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత యొక్క ప్రాముఖ్యతను వివరించి, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు.ప్రయాణికుల భద్రతతో పాటు తమ స్వంత భద్రత కోసం డ్రైవర్లు, కండక్టర్లు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించడంలో అవగాహన, క్రమశిక్షణ ఎంతో కీలకమని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఇందు , ఏ.ఎం.టి. అమృత , ఇతర అధికారులు, డిపో సిబ్బంది పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకున్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

**మహాదేవపూర్ జనవరి 1 ( డిడి 9 వార్త )**

రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ పోటీలకు మహాదేవపూర్ విద్యార్థులు ఎంపిక అయినట్లు కోచ్ పూర్ణిమ తెలిపారు. మహాదేవపూర్ జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలు గణేష్,అక్షితలు భూపాల్ పల్లి అథ్లెటిక్ అసోసియేషన్ వారు ఇటీవల కాటారం లో నిర్వహించిన జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ లో అండర్ 16 విభాగంలో 2 కి మీ పోటిల్లో పాల్గొని సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించి ఉత్తమ ప్రతిభ కనపరిచి, రాష్ట్రస్థాయి లో జనవరి 2న హైదరాబాద్ లో జి.ఎం.సి బాలయోగి స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరగబోయే క్రాస్ కంట్రీ పోటీలకు ఎంపిక అయ్యారు.



మెడల్స్ సాధించిన విద్యార్థిని, విద్యార్థులతో పాటు కోచ్ పూర్ణిమ ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.




# నేటి నుండి ఎంపిఎల్ క్రికెట్ పోటీలు

**మహాదేవపూర్ డిసెంబర్ 31 ( డిడి 9వార్త )**

భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో అయిదు మండలాల స్థాయి మహాదేవపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు నేడు ప్రారంభం కానున్నాయి. ఈ పోటీలను ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రారంభించానున్నారు. మహాదేవపూర్, పలిమేల, కాటారం, కొయ్యూరు, మహా ముత్తారం మండలాలతో పాటు, పోలీస్ జట్టు పాల్గొనే ఈ పోటిల్లో విజేతలకు మొదటి బహుమతి 20000 రూపాయలు, రెండవ బహుమతి 10000 వేల రూపాయలతో పాటు ట్రోఫీ లను అందజేయనున్నారు.

# GTSSS చర్చిలో దైవజనుల ప్రార్థనలు

- **సర్పంచ్, ఉప సర్పంచులను సన్మానించిన సంఘ విశ్వాసులు**

**కరకగూడెం జనవరి 2,2026 డి డి 9 వార్త:**

కరకగూడెం మండలం అనంతారం గ్రామంలో గల GTSSS ఏసుక్రీస్తు ప్రార్థనా మందిరం లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ యొక్క సందర్భాన్ని పురస్కరించుకొని చర్చి పాస్టర్ బోడ షద్రక్ గారు మరియు సంఘ విశ్వాసులు ప్రార్థనలు జరిపారు. ఈ యొక్క వేడుకలలో గ్రామపంచాయతీ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పాయం కృష్ణవేణిని మరియు ఉప సర్పంచ్ పూజారి వెంకన్న లను చర్చికి ఆహ్వానించారు. గ్రామపంచాయతీ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం సర్పంచును మరియు ఉపసర్పంచులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామస్తులు పాయం కృష్ణ, కొమ్మ ప్రసాద్, నిట్ట ఏడుకొండలు, నరం దాసు వెంకటేశ్వర్లు, నరం దాసు శ్రీను పాల్గొన్నారు





# ఫ్రీజర్ బాక్స్ వితరణ

- **కీర్తిశేషులైన తల్లిదండ్రుల**
- **జ్ఞాపకార్థం అనంతారం గ్రామపంచాయతీకి అందజేత**

**కరకగూడెం జనవరి 2 2026 డిడి 9 వార్త:**

భద్రాద్రి జిల్లా కరకగూడెం మండలం అనంతారం గ్రామానికి చెందిన మేడిశెట్టి లాలమ్మ గారు వయస్సు 80 గత నెల డిసెంబర్ 22న అనారోగ్యంతో మరణించారు వారి భర్త మేడిశెట్టి మల్లయ్య గారు ఇటీవల కొంత కాలం క్రితం మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులు తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఈరోజు అనగా జనవరి 1,2026 న తల్లి గారి దశదిన కర్మల సందర్భంగా అనంతారం గ్రామపంచాయతీ సర్పంచ్ పాయం కృష్ణవేణికి ఫ్రీజర్ బాక్స్ ను అందించారు. మారుమూల గ్రామపంచాయతీ కావడం వలన ప్రజలు ఫ్రీజర్ బాక్స్ అవసరమైనప్పుడు పడుతున్న ఇబ్బందులు గమనించి ఫ్రీజర్ బాక్స్ ను ఇచ్చినందుకు గాను సర్పంచ్ మరియు అనంతారం గ్రామపంచాయతీ ప్రజలు వారి చిన్న కుమారుడైన మేడిశెట్టి లక్ష్మీనారాయణ అభినందించారు. ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ పాయం కృష్ణవేణి, అత్తె నాగేశ్వరరావు, అత్తె సత్యనారాయణ, కొమ్మ ప్రసాద్, అత్తె చిట్టి బాబు, కరకగూడెం ఉప సర్పంచ్ బుడగం రాము, పాయం కృష్ణ, బైరిశెట్టి రామారావు తదితరులు పాల్గొన్నారు




# విద్యార్థులకు కలెక్టర్ అభినందన

**మహాదేవపూర్ జనవరి 1 ( డిడి 9 వార్త )**

భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ పాఠశాలలకు చెందిన విద్యార్థులను కలెక్టర్రాహుల్ శర్మ గురువారం నాడు అభినందించారు. మహాదేవపూర్ మండల కేంద్రంలోని పాఠశాలలకు చెందిన 9వ తరగతి విద్యార్థి టింగి చందు అండర్ 14 విభాగంలో వాలీబాల్ క్రీడలో నేషనల్స్ కు ఎంపిక కాబడి తెలంగాణా రాష్ట్రం తరుపున ఈ నెల 5వ తేది నుండి 9వ తేది వరకు ఉత్తరాంచల్ లో జరుగు జాతీయస్థాయి పోటీలలో ఆడనున్న సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ, అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా విద్యాధికారి ఎం రాజేందర్ లు విద్యార్థిని అభినందించారు. ఆంధ్రప్రదేశ్ తిరుపతిలో జరిగిన 7వ భారతీయ విజ్ఞాన సమ్మేళనంలో పాల్గొని ఐబ్రో కోడింగ్ ప్రదర్శన చేసి పలువురి మన్ననలు పొందిన మాడిగ స్నిగ్ధ, వెలగందుల తణ్మయి లను గైడ్ టీచర్ మధు ను, భారతీయ విజ్ఞాన సమ్మేళనం లోజీవ వైవిద్యం పరిరక్షణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ చేసిన ప్రభాకర్ రెడ్డిని,ఆటల్లో శిక్షణ ఇచ్చిన పీడీ సిరంగి రమేష్‌ను అభినందించారు. నూతన సంవత్సరంలో మీ మీ పాఠశాల విద్యార్థులకు, జిల్లాకు సైన్స్ లో ఆటల్లో మరిన్ని విజయాలు తీసుకొని రావాలని ప్రశంసలు అందించారు.

# కొత్త ఏడాది కొత్త పాలన దిశగా మారాలి

కొత్త ఏడాది వచ్చిందంటే ప్రభుత్వాలకూ ఒక కొత్త పరీక్ష మొదలవుతుంది. ప్రజల ముందు మరోసారి ప్రశ్న నిలబడుతుంది. “ఈ ఏడాది కూడా పథకాల కాగితపు వెలుగులేనా.? లేక నిజమైన అభివృద్ధి దీపాలా?” అనే సందేహం గట్టిగా వినిపిస్తోంది. తెలంగాణలో ప్రస్తుతం పథకాల మోత ఎక్కువ కానీ జీవితాల్లో మార్పు మాత్రం తక్కువ. డబ్బు పంపిణీ పాలన ప్రజలకు తాత్కాలిక ఊరట నిచ్చినప్పటికీ దీర్ఘకాలంలో పేద కుటుంబాలను ప్రభుత్వంపై ఆధారపడే అలవాటుకు బానిసల్ని చేస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజలు ఇప్పుడు కోరుకుంటున్నది పైసల వర్షం కాదు పనివాటం. ఉద్యోగ అవకాశాలు, వృత్తి నైపుణ్యాలు, ఉపాధి భద్రత ఇవే కొత్త తెలంగాణకు కావలసిన అసలు సంక్షేమం. విద్యారంగం ఈ మార్పుకు పునాది. గ్రామ పాఠశాలలు మళ్లీ గర్వ కారణాలుగా మారకపోతే రేపటి రాష్ట్రానికి గట్టి బాటలు ఉండవు. పేద పిల్లల చేతిలో పుస్తకం ఉంటేనే రేపటి పాలకుల చేతిలో రాజ్యాంగం నిలుస్తుంది. రైతుకు గిట్టుబాటు ధర రాకపోతే రాష్ట్ర ఆర్థికానికి నిలువు బలం ఉండదు. ఎకరాకు ఇచ్చే సహాయాలకన్నా పంటకు ధరల భద్రతే రైతును నిలబెట్టగలదన్న సత్యం ప్రభుత్వం గ్రహించాల్సిన సమయం ఇది. ఇక లా అండ్ ఆర్డర్ విషయానికి వస్తే భద్రతా వ్యవస్థలోని మామూళ్ల సంస్కృతి, రాజకీయ జోక్యం, కేసుల దాచివేత వంటి వ్యవస్థలను రూపుమాపక పోతే ప్రజలకు చట్టంపై నమ్మకం తిరిగి రాదు. సోషల్ మీడియా ఇక కేవలం ప్రచార వేదిక కాదు. ప్రజల గొంతు ప్రభుత్వానికి చేరే డిజిటల్ న్యాయస్థానంగా మారుతోంది. ఈ గొంతును వినిపించే వ్యవస్థను ప్రభుత్వమే నిర్మించాల్సిన అవసరం ఉంది. కొత్త ఏడాది తెలంగాణకు మరో అవకాశం. పథకాల రాజకీయాల నుంచి ప్రజల జీవిత రాజకీయాల వైపు అడుగు వేస్తే ఇది కొత్త పాలన కాదు, కొత్త యుగానికి మొదటి పేజీ అవుతుంది.





- **ప్రజల కోసం మారాల్సిన ప్రభుత్వ అజెండా..**
- **పథకాల పేరుతో పబ్బం కాదు అవసరాల ఆధారంగా పాలన కావాలి..**
- **విద్యే భవిష్యత్తు పాఠశాల నుంచే ప్రభుత్వ విప్లవం మొదలవ్వాలి..**
- **పేదల సంక్షేమం కాదు పేదల సాధికారతే లక్ష్యంగా మారాలి**
- **రైతు బతుకు మారితేనే రాష్ట్ర ఆర్థిక పునాదులు బలపడతాయి..**
- **లా అండ్ ఆర్డర్‌ను తినేస్తున్న వ్యవస్థలు రూపుమాపాలి..**
- **సోషల్ మీడియాలో ప్రజల పాలన పాలకులకు కొత్త అద్దం పట్టాలి**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డీడీ9 వార్త**

తెలంగాణ రాష్ట్రం కొత్త సంవత్సరంలో అడుగుపెడుతున్న వేళ ప్రజల ఆశలు మరింత గట్టిగా ప్రభుత్వ తలుపు తడుతున్నాయి. ఇప్పటివరకు అమలవుతున్న కొన్ని సంక్షేమ పథకాలు తాత్కాలిక ఉపశమనం ఇచ్చినప్పటికీ దీర్ఘకాలిక అభివృద్ధికి దారి చూపలేక పోతున్నాయనే విమర్శలు బలపడుతున్నాయి. ఇకపై పాలన దిశ మారితేనే ప్రజల జీవన స్థాయి నిజంగా మారుతుందనే అభిప్రాయం సామాన్యుల్లో విస్తృతంగా వ్యక్తమవుతోంది. ప్రజలు కోరేది పథకాల మాటలు కాదు, అవకాశాల రాజ్యం. డబ్బు పంపిణీ కంటే విద్య, ఉపాధి, వ్యవసాయం, భద్రత వంటి మౌలిక రంగాల్లో సమూల మార్పులే తెలంగాణకు కొత్త భవిష్యత్తును అందించగలవన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది.

విద్యారంగంలో ప్రభుత్వ పాఠశాలలు మళ్లీ గర్వకారణాలుగా మారాల్సిన అవసరం ఉంది. ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ తరగతులు, ఉపాధ్యాయుల శిక్షణ, గ్రామీణ విద్యార్థులకు ఉచిత కోచింగ్, పోటీ పరీక్షలకు ప్రత్యేక అకాడమీల ఏర్పాటు వంటి చర్యలు అమలైతే పేద కుటుంబాల పిల్లల భవిష్యత్తు వెలుగులోకి వస్తుందన్న నమ్మకం నెలకొంది. పేదలకు డబ్బు పంపిణీ పథకాల కన్నా, వారికి స్థిరమైన ఉపాధి కల్పించే పథకాలు అత్యవసరమయ్యాయి. గ్రామ స్థాయిలో చిన్న పరిశ్రమలు, మహిళా స్వయం సహాయక సంఘాలకు మార్కెటింగ్ మద్దతు, వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాల విస్తరణ వంటి చర్యలు తీసుకుంటే పేద కుటుంబాలు ప్రభుత్వంపై ఆధారపడకుండా స్వయం ఆధారంగా ఎదుగుతాయి. రైతులకు సంబంధించి కూడా ఒక మార్పు అవసరం. ఎకరాకు డబ్బు కన్నా పంటకు గిట్టుబాటు ధర, నిల్వ గోదాములు, రైతు మార్కెట్లు, ప్రాసెసింగ్ యూనిట్లు, రైతు రుణాలకు తక్కువ వడ్డీ విధానం అమలైతే రైతు నిజంగా ఆర్థికంగా బలపడతాడనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇక లా అండ్ ఆర్డర్ విషయంలో అత్యవసర సంస్కరణలు అవసరమని ప్రజలు కోరుతున్నారు. కేసులు దాచిపెట్టే వ్యవస్థలు, మామూళ్ల సంస్కృతి, రాజకీయ ఒత్తిళ్లకు లోబడి పనిచేసే యంత్రాంగం రూపుమాపితేనే నిజమైన భద్రత రాష్ట్రంలో నెలకొంటుందని స్పష్టమవుతోంది.

ప్రజల గొంతు ప్రభుత్వానికి చేరే మార్గంగా సోషల్ మీడియా కీలక పాత్ర పోషించాలి. ప్రతి జిల్లా, ప్రతి శాఖకు అధికారిక సోషల్ మీడియా మానిటరింగ్ సెల్స్ ఏర్పాటు చేసి ప్రజల ఫిర్యాదులు, సూచనలు, హెచ్చరికలు నేరుగా ప్రభుత్వం దృష్టికి వెళ్లేలా చేస్తే పాలన పారదర్శకంగా మారుతుందనే అభిప్రాయం వినిపిస్తోంది. కొత్త సంవత్సరం సందర్భంగా ప్రజల నుంచి వస్తున్న ఈ సూచనలు ప్రభుత్వం పాలన తత్వాన్ని మార్చుకునే అవకాశంగా మారితే, తెలంగాణలో నిజమైన అభివృద్ధి యుగం మొదలవుతుందనే ఆశ ప్రజల్లో వెల్లువెత్తుతోంది.

**మహిళలపై వేధింపులు, మద్యపాన నియంత్రణ పై చొరవ చూపాలి**

తెలంగాణ రాష్ట్రంలో మహిళల పట్ల జరుగుతున్న వేధింపులు, అత్యాచారాలు, అవమానాలు రోజు రోజుకీ ఆందోళనకరంగా మారుతున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే దృఢమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ వ్యవస్థలోనే మహిళలకు భద్రత కల్పించాల్సిన అవసరం అత్యవసరంగా మారిందని మహిళా సంఘాలు హెచ్చరిస్తున్నాయి. పాఠశాలలు, కార్యాలయాలు, ప్రజా రవాణా వ్యవస్థల్లో మహిళలు భయంతో తిరుగుతున్న పరిస్థితి ప్రజాస్వామ్యానికి మచ్చగా మారుతోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మహిళా భద్రతపై ప్రత్యేక నిఘా విభాగాలు ఏర్పాటు చేయాలని, వేగవంతమైన విచారణ కోర్టులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. నేరస్తులకు కఠిన శిక్షలు విధించాల్సిందేనని ప్రజల అభిప్రాయం. ఇదే సమయంలో మద్యపాన నియంత్రణపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని గ్రామీణ ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు. బెల్ట్ షాపుల ద్వారా అక్రమ మద్యం విక్రయాలు విస్తరిస్తూ యువతను మత్తులో ముంచేస్తున్నాయని ఆరోపణలు ఉన్నాయి. అధిక రేట్లు వసూలు చేస్తూ పేదలను దోచుకుంటున్న బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోకపోతే గ్రామాల్లో నేరాల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. మద్యం మత్తులో జరిగే గొడవలు, కుటుంబ కలహాలు, ఆర్థిక దోపిడీలు పెరుగుతున్నాయని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అబ్కారీ శాఖ ప్రజారోగ్యాన్ని కాపాడే బాధ్యతతో పనిచేయాల్సిన సమయం ఇదేనని సామాజిక వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

# గిరిజన కుటుంబాలకు రెడ్ క్రాస్ అండ

- **రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో పేద గిరిజనులకు సామాగ్రి పంపిణీ**
- **రూ.10 లక్షల విలువైన రగ్గులు, టార్పాలిన్లు, డ్రెస్ మెటీరియల్ పంపిణీ**
- **కలెక్టర్ జితేష్ వి.పాటిల్ చేతుల మీదుగా గిరిజనులకు పంపిణీ**
- **ఏజెన్సీలో రెడ్ క్రాస్ సంస్థ సేవలు మరువలేని -- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**భద్రాచలం, జనవరి 1 (డిడి9 వార్త)**

చలికాలంలో మారుమూల గిరిజన గ్రామాల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు ఊరట కలిగించేలా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చేపట్టిన రగ్గులు, టార్పాలిన్లు, డ్రెస్ మెటీరియల్ పంపిణీ కార్యక్రమాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి.పాటిల్ గురువారం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ మార్గదర్శకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న ఈ సేవా కార్యక్రమాన్ని రెడ్ క్రాస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా చర్ల మండలంతో పాటు భద్రాచలం డివిజన్ పరిధిలోని మారుమూల గిరిజన గ్రామాల్లోని పేదలకు 200 బ్లాంకెట్లు (రగ్గులు), 250 టార్పాలిన్లు, 700 మందికి డ్రెస్ మెటీరియల్—సుమారు రూ.10 లక్షల విలువైన వస్తువులను పంపిణీ చేయనున్నారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ జిల్లా కో-ఆర్డినేటర్ డా. ఎస్. ఎల్. కాంతారావు మాట్లాడుతూ, ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రగ్గులు, టార్పాలిన్లు, డ్రెస్ మెటీరియల్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ ద్వారా లభించాయని, హైదరాబాద్‌కు చెందిన ‘అభయ’ ఫౌండేషన్ వీటిని సమకూర్చిందని తెలిపారు. అలాగే రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఎ. శ్రీరాములు సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వెల్లడించారు.



ఈ కార్యక్రమంలో డా. ఎస్.ఎల్. కాంతారావు, వై. సూర్యనారాయణ, జి. రాజారెడ్డి, డా. వి. కామేశ్వరరావు, ప్రొఫెసర్ పి. పద్మ, ఆరుద్ర సత్యనారాయణ, ఆదినారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# రామప్పలో పర్యాటకుల సందడి

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ప్రపంచ ప్రసిద్ధి పొంది యూనిస్కో గుర్తింపు పొందిన రాము దేవాలయంలో గురువారం భక్తుల సందడి నెలకొంది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వేలాది సంఖ్యలో భక్తులు రామప్పకు చేరుకొని రామలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు జరిపించి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి హరీష్ శర్మ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

# హాస్టల్ పిల్లలకు ఉపయోగపడే దుప్పట్లు పంపిణీ

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు కలెక్టరేట్ లో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఐఏఎస్ కు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల అనుసారం హాస్టల్ విద్యార్థిని విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు దుప్పట్లు మొదలగునవి మాత్రమే తీసుకురావాలని సూచించడంతో గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నుండి హాస్టల్ పిల్లలకు దుప్పట్లు, వాటర్ బాటిల్స్, స్టేషనరీ పెద్ద ఎత్తున కలెక్టర్ కు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా



లోని ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎం సంపత్ రావు మాట్లాడుతూ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ పక్షాన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., మహేందర్ జి అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ, ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ కందుల జీవన్ కుమార్, సంఘ నాయకులు ప్రకాశ్ రెడ్డి, కే కొమురయ్య, బి శ్రీనివాస్, కె శిరీష, ఎం రాజు, ఏ రాజ్ కుమార్, విజయ భాస్కర్, యశ్వంత్, రఫీక్, దుర్గారావు, సారంగపాణి రాజేశ్వరరావు, రహీం, రాజు, తదితరలు పాల్గొన్నారు.

# అడవిని నరికి రోడ్లు... పేదలకు చట్టాల తూట్లు

- **వేల చెట్లు బలి.. ఫారెస్ట్ పేరుతో దందా రాజ్యం..**
- **నరికిన అడవిని పేదలకు పంచాలి**
- **రేణుక అక్షర మహిళా మండలి డిమాండ్**



**మణుగూరు, జనవరి 1, డిడి9వార్త**

అనుమతులున్నాయని చెప్పుకుంటూ గుట్టమల్లారం సమీపంలోని రిజర్వ్ ఫారెస్ట్ భూముల్లో వేలాది వృక్షాలను నరికి ఫోర్‌లైన్ రోడ్లు నిర్మించిన అటవీ అధికారుల నిర్వాకంపై రేణుక అక్షర మహిళా మండలి శుక్రవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నరికి వృథాగా మార్చిన అటవీ భూములను పేదలకు పంచాలని మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ డిమాండ్ చేశారు. స్థానిక కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ "జిల్లా కలెక్టర్ అనుమతులున్నాయని చెప్పుకుంటూ ఇసుక ర్యాంపుల కోసం గుట్టమల్లారం ప్రాంతంలో దశాబ్దాలుగా పెరిగిన వృక్ష సంపదను అడ్డగోలుగా నరికేశారన్నారు. అడవిని కాపాడాల్సిన అధికారులే అడవిని భక్షించే స్థితికి దిగజారడం బాధాకరం" అని మండిపడ్డారు. కమలాపురం, రాయిగూడెం వంటి గ్రామాల్లో పేదలు తమ సొంత భూముల్లో ఇళ్లు కట్టుకుంటే చట్టాల పేరుతో వేధింపులకు గురిచేసే అధికారులు, అదే చట్టాలను తామే ఉల్లంఘిస్తూ వేల చెట్లను నరికి వన్యప్రాణుల నివాసాలను ధ్వంసం చేశారని ఆమె ఆరోపించారు. ఇప్పుడు అనుమతులు లేవంటూ, "జల పాతాలకు దారి" అంటూ మాట మార్చి ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని ఆమె ఆరోపించారు. అసలు నరికిన చెట్లకు, రోడ్డు నిర్మాణాలకు సంబంధించిన అనుమతులు ఎక్కడున్నాయో ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. చెట్లు తొలగించాలంటే ముందుగా అనుమతులు తీసుకోవాలని అటవీ శాఖ అధికారులకు తెలియదా అని ప్రశ్నించారు. ఒకవేళ అనుమతులు ఉంటే దానికి సంబంధించిన టెండర్ ప్రాజెక్ట్ ఫైల్ ను చూపించాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై రాష్ట్ర అటవీ ఉన్నతాధికారులను, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించి, అటవీ సంపదను ధ్వంసం చేసిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు తమ పోరాటం ఆగదని పూనెం సరోజ స్పష్టం చేశారు. అవసరమైతే దశలవారీగా ఉద్యమానికి దిగుతామని ఆమె హెచ్చరించారు.

# ములుగు కలెక్టర్ దివాకర టి.ఎస్.ని కలిసిన ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

- **ఏటూరు నాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

నూతన సంవత్సరం సందర్భంగా ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కాకులమర్రి లక్ష్మణ్ బాబు, ఏటూరు నాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత నేడు జిల్లా కలెక్టరేట్‌లో గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర టి.ఎస్. ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కి పుష్పగుచ్ఛం అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ భేటీలో జిల్లాలోని పలు అభివృద్ధి అంశాలపై కలెక్టర్ తో చర్చించారు గ్రామాల్లో అభివృద్ధి: ములుగు జిల్లాలోని ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయాలని కోరారు. ముఖ్యంగా సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మరియు స్వచ్ఛమైన త్రాగునీటి సౌకర్యాలను కల్పించడం ద్వారా గ్రామాల్లో అభివృద్ధిని మరింత వేగవంతం చేయాలని విన్నవించారు.

* ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత కలెక్టర్ గారితో మాట్లాడుతూ ఏటూరు నాగారం అభివృద్ధి: జిల్లాలో కీలక కేంద్రమైన ఏటూరునాగారం ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న సివిల్ పనులను పూర్తి చేయాలని, గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా మరియు విద్యా సౌకర్యాలు అందేలా చూడాలని కలెక్టర్ శ్రీ దివాకర టి.ఎస్. ని కోరారు.

* లక్ష్మణ్ బాబు కలెక్టర్ గారితో మాట్లాడుతూపర్యాటక ప్రాధాన్యత: రామప్ప, మేడారం మరియు లక్నవరం వంటి పర్యాటక ప్రాంతాలలో భక్తులు మరియు సందర్శకుల కోసం మరిన్ని వసతులు కల్పించాలని చర్చించారు.

* వైద్య సేవలు: ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలకు అత్యవసర వైద్య సేవలు సకాలంలో అందేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలని లక్ష్మణ్ బాబు గారు కోరారు.

* జిల్లా సర్వతోముఖాభివృద్ధికి, ముఖ్యంగా మారుమూల గ్రామాల పురోభివృద్ధికి జిల్లా యంత్రాంగానికి పార్టీ తరపున పూర్తి సహకారం అందిస్తామని లక్ష్మణ్ బాబు ఈ సందర్భంగా తెలిపారు.

* ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ములుగు కలెక్టర్, ఎస్పీ ని కలసిన బాదం ప్రవీణ్

- **నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అసోసియేషన్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు కలెక్టర్ దివాకర టి.ఎస్ మరియు ఎస్పీ సుధీర్ రామనాథన్ కేకన్ ను గురువారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ మర్యాదపూర్వకం గా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ మరియు ఎస్పీ కి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సరం శుభాకాంక్షలను తెలియజేసారు. ఆనంతరం ప్రవీణ్ కలెక్టర్, ఎస్పీ కి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. అదేవిదంగా ప్రవీణ్ ఎస్పీ పుట్టినరోజు సందర్భంగా ఆయన కు ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి సహోదరి రెడ్డి, కోశాధికారి ఎలగందుల మోహన్, గౌరవాధ్యక్షులు పల్లెపాటి సమ్మిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్ మరియు కార్యవర్గం పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**కన్నాయిగూడెం, జనవరి 1, డిడి-9వార్త :**



నూతన సంవత్సరం సందర్భంగా ప్రజాభవన్లో రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్కను కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రికి ఫోటో ఫ్రేమ్ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు అప్సర్ పాషా, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సాంబశివరావు జిల్లా స్థాయి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బుట్టాయిగూడెంలో మంత్రి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం

**కన్నాయిగూడెం, జనవరి 1 (డిడి 9వార్త):**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామంలో మండల కాంగ్రెస్ ఇంచార్జి జాడి రాంబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి దనసరి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రామాలయ గుడి, లక్ష్మీ దేవర గుడి, రాజన్నపేట క్రైస్తవ మందిరం, సమ్మక్కసారక్క ప్రహరీ గోడల అభివృద్ధికి నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ స్థాయి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





## డీఎస్పీ ములుగు ఎన్. రవీందర్‌కు రాష్ట్ర ప్రభుత్వ శౌర్య పథకం

- **అభినందించిన జిల్లా ఎస్పీ రామ్నాథ్ కేకన్.**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా డీఎస్పీ ఎన్. రవీందర్ కు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన శౌర్య పథకంను ప్రదానం చేసింది. తన సేవా కాలంలో చూపిన అసాధారణ ధైర్యసాహసాలు, కర్తవ్యనిష్ఠకు గాను ఈ పురస్కారం అందించబడింది. ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్ పి శ్రీ సుధీర్ రామనాథ్ కేకాన్ ఐపీఎస్ డీఎస్పీ ఎన్. రవీందర్ ను ప్రత్యేకంగా అభినందించి ఘనంగా సత్కరించారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం డి ఎస్ పి చేసిన కఠినమైన అటవీ ప్రాంతాల్లో మావోయిస్టు నిరోధక చర్యల్లో చేసిన కృషికి, వరద సహాయక చర్యల్లో, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల బందోబస్తు నిర్వహణలో, గ్రామ పంచాయతీ ఎన్నికలు మరియు మేడారం మహాజాతర నిర్వహణలో డీఎస్పీ రవీందర్ చూపిన ధైర్యం, సమర్థత ప్రశంసనీయమని ఎస్పీ పేర్కొన్నారు. ఇలాంటి అధికారులు జిల్లా పోలీస్ విభాగానికి గర్వకారణమని, యువ పోలీస్ అధికారులకు ఆదర్శంగా నిలుస్తారని ఎస్ పీ తెలిపారు.



## నూతన ఆలోచనలతో ముందుకు సాగాలి

- **నూతన సంవత్సర వేడుకల్లో పాస్టర్ దూడ మహేష్**

**మంథని, జనవరి 1 (డిడి 9 వార్త):**

నూతన సంవత్సరంలో నూతన ఆలోచనతో ముందుకు సాగాలని పాస్టర్ దూడ మహేష్ అన్నారు. గురువారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన వాక్యోపదేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత చెడు అలవాట్లను వదిలిపెట్టి కొత్త సంవత్సరంలో మంచి అలవాట్లను అలవర్చుకోవాలని ఆయన కోరారు. కొత్త సంవత్సరంలో ప్రతి రోజు బైబిల్ చదువుతూ ప్రార్థనలు చేస్తూ ఆధ్యాత్మికంగా రోజురోజుకు ఎదగాలని ఆయన సూచించారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి వాగ్దానాలు తీసుకున్నారు. కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం సహా పంక్తి భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్, పాస్టర్లు మంథని మార్క్, అజ్మీరా దయా రాజు, కలువల శామ్యూల్, సంఘ పెద్దలు మంథని ప్రసాద్, అందే రమేష్, చింతకుంట్ల ప్రేమ్ కుమార్, దాసరి సదానందం, ఈర్ల సదానందం, రామగిరి కుమార్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

### అరగంట వ్యవధిలో తండ్రీ–కుమారుడి మృతి...

# నాగేపల్లిలో విషాద ఛాయలు...

**మంథని, జనవరి 1:(డిడి 9 వార్త);**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం నాగేపల్లి గ్రామం గురువారం శోకసంద్రంగా మారింది. ఒకే ఇంట్లో తండ్రి-కుమారుడు అరగంట వ్యవధిలో లోకాన్ని విడిచిపెట్టడంతో గ్రామమంతా కన్నీటిపుటలుగా మారింది.

గ్రామానికి చెందిన ఎరుకల రాజేశం (60) గత రెండు సంవత్సరాలుగా పక్షవాతంతో మంచానికే పరిమితమై నిత్యం బాధల మధ్య జీవితం సాగిస్తూ గురువారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచాడు. తండ్రి మృతి వార్తతో ఇంట్లో విషాదం అలుముకోగా, ఆ దుఃఖం చల్లారకముందే మరో విషాద వార్త ఆ కుటుంబాన్ని కుదిపేసింది.







రాజేశం కుమారుడు శ్రీకాంత్ (37) గుండె పోటుతో గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తండ్రి మృతి చెందిన కొద్ది నిమిషాలకే కన్ను మూశాడు. తండ్రి మరణం తెలిసేలోపే కుమారుడి ప్రాణాలు పోవడం ఆ కుటుంబాన్ని తల్లడిల్లించింది.

ఒకే రోజు, ఒకే ఇంట్లో తండ్రీ-కుమారులు మృతి చెందడంతో తల్లి, కుటుంబ సభ్యుల రోదనలు గ్రామం అంతటా మార్మోగాయి. ఈ హృదయ విదారక ఘటనతో నాగేపల్లిలో విషాద ఛాయలు నెలకొనగా, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కుటుంబాన్ని ఓదార్చారు.

## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలభిషేకం

**మంథని, జనవరి 1 (డిడి 9 వార్త);**




రామగిరి మండలం సెంటనరీ కాలనీలో బిజెపి ఆధ్వర్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు బిజెపి మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్ ఘనంగా పాలాభిషేకం చేశారు తెలంగాణ ప్రాంతానికి చెందిన కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానానికి భక్తుల సౌకర్యార్థం అదనపు గదుల నిర్మాణం కోసం ప్రత్యేకంగా ఏపీ ప్రభుత్వం తిరుమల తిరుపతి దేవస్థానం నుండి 35 కోట్ల 19 లక్షలు రూపాయలు మంజూరు చేయడం పట్ల వర్షం వ్యక్తం చేయడం జరిగింది. తెలంగాణ ప్రాంతంలోని అనేక దేవాలయాలు శిథిలావస్థలో ఉన్నప్పటికీ కొన్ని ఆలయాలకు మాత్రమే ధూప దీప నైవేద్యం కింద తెలంగాణ ప్రభుత్వం నిధులు ఇవ్వడం జరుగుతుంది మరి అనేకమైన ప్రాచుర్యం పొందిన దేవాలయాలు ఉన్నప్పటికీ గత ప్రభుత్వాన్ని పాలకుల నిర్లక్ష్యం వల్ల దేవాలయాలకు సరియైన వసతులు కల్పించకపోవడం దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయక పోవడం చాలా బాధాకరమైన విషయం మన తెలుగు జాతికి చెందిన తెలుగు హీరో పవన్ కళ్యాణ్ ఈ నిధులను మంజూరు చేయడం ఈ ప్రాంత దేవాలయాల అభివృద్ధికి ఆయన కృషి చేయడం పట్ల హిందూ సమాజం హిందూ భక్తులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు ఆయన్ని ఈనెల 3 వ తేదీ శంకుస్థాపనకు వస్తున్న సందర్భంగా కొండగట్టు ఆంజనేయ దేవాలయం దగ్గర ఆయనకు ఘనంగా స్వాగతం పలకడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో మొలుమూరి శ్రీనివాస్ తో పాటు సీనియర్ బిజెపి నాయకుడు దోంతుల సురేష్ మండల ఉపాధ్యక్షుడు ఇరుగురాల సంపత్ కొత్తకమలాకర్ గుండా శంకరయ్య యువ నాయకుడు ఎరుకల నితిన్ వెంకటేష్ బాలయ్య రాజయ్య లక్ష్మి మల్లమ్మ రాజేశ్వరి అయితే సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం బాగుకోసం నడక శ్రేయస్కరం

- **వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకరి కుమార్**

**మంథని, జనవరి 1 (డిడి 9 వార్త):**



ప్రస్తుతం మానవ జీవన శైలిలో వస్తున్న మార్పు, తగ్గుతున్న శారీరక శ్రమ, ఆహార అలవాట్లు అనేక రుగ్మతలకు దారి తీస్తోంది. ఉరుకులు, పరుగులమయంగా మారుతున్న పరిస్థితుల్లో లేనిపోని జబ్బులు తెచ్చుకుంటున్నారు. దీనికి చెక్ పెట్టాలంటే నిత్యం ఉదయం, సాయంత్రం పూట ఒక గంటపాటు నడక సాగించాల్సిందేనని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకరి కుమార్ అన్నారు. గురువారం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజల్లో ఆరోగ్యం పట్ల మరింత చైతన్యం పెరిగింది. నడక, యోగా, వ్యాయామంపై అత్యధికులు ఆసక్తి చూపుతున్నారు. ప్రజలు పలువురు ఒక బృందంగా ఏర్పడి నూతన సంవత్సరంలో నడక ప్రారంభించాలన్నారు. ఇలా క్రమం తప్పకుండా రోజూ నడిస్తే మధు మేహం వచ్చే అవకాశం తగ్గుతుందన్నారు. అలాగే మధుమేహ ఉన్నా సరే గ్లూకోజు అదుపులో ఉంటుందని, అధిక రక్తపోటు, గుండె, క్యాన్సర్ సమస్యలు తదితర ముప్పును తగ్గిస్తుందని, శరీర బరువును నియంత్రిస్తుందని, మానసిక ఒత్తిడి, నిద్రలేమిని అధిగమించవచ్చని. జీవక్రియలను మెరుగుపర్చుతుందని, మెదడుకు ఆక్సిజన్ సరఫరా పెరగడంతో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయని డాక్టర్ తెలిపారు. నడక వయసు పైబడిన వారికి మరింత ముఖ్యమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర కేక్ కట్ చేసే స్వీట్లు పంపిణీ చేశార. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాంపల్లి రమేష్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, వాకర్స్ అసోసియేషన్ నాయకులు కర్రు శ్రీనివాస్, బండి శ్రీనివాస్, అంకరి ప్రకాష్, ఇసంపెల్లి కొమురయ్య, తాటి సమ్మయ్య గౌడ్, వీర శంకర్ గౌడ్, రాంసింగ్, రవి గౌడ్, కరుణ కృష్ణ, నల్ల సతీష్, ఆకుల రాజబాబు, బత్తుల శ్రీనివాస్, ఐలి రవి, బొద్దుల సమ్మయ్యలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మంథని లో 24 దేవాలయాలకు ధూప దీప నైవేద్యం పథకం కింద మంజూరు..

**మంథని, జనవరి 1 (డిడి 9 వార్త):**

మంథని నియోజక వర్గంలోని పెద్ద పెల్లి మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలలోని పలు దేవాలయాలకు సంబంధించిన ధూప దీప నైవేద్యాలు పథకం మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు దేవాదాయ శాఖ మంత్రి ని కోరగా వెంటనే నియోజక వర్గంలోని 24 దేవాలయాలకు (DDNS) ధూప దీప నైవేద్యం పథకం మంజూరు ఇవ్వడం జరిగింది, మంజూరు చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ కు మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.



మంథని నియోజకవర్గంలో చాలా పురాతన ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలుగా ఉన్న వాటిని అభివృద్ధి చేయాలని ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని మరియు మంథని నియోజకవర్గము లోని ఇంకను చాలా దేవాలయాలు ధూప దీప నైవేద్యం మంజూరు లేక ఉన్నాయని వీటిని కూడా పరిశీలించి మంజూరు చేయాలని కోరుతున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం లో మంజూరైన దేవాలయాలు

1) శ్రీ శివ వీర బ్రహ్మేంద్ర & శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం పన్నూర్ గ్రామం రామగిరి మండలం
2) శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం మల్లారం గ్రామం మంథని మండలం
3) శ్రీ కోదండ రామాలయం నాగారం గ్రామం మంథని మండలం
4) శ్రీ కోదండ రామాలయం రత్నాపూర్ గ్రామం రామగిరి మండలం
5) శ్రీ భక్త మల్లెపూల హనుమాన్ దేవాలయం గంగాపురి, మంథని మున్సిపాలిటీ
6) శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం వెంకటాపూర్ గ్రామం మంథని మండలం
7) శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం బెస్తపల్లి గ్రామం మంథని మండలం
8) శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ఎక్లాస్ పూర్ గ్రామం మంథని మండలం
9) శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం గుండారం గ్రామం కమాన్ పూర్ మండలం
10) శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం సిరిపురం గ్రామం మంథని మండలం
11) శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం (శ్రీ రామ స్వామి గోపాల స్వామి దేవాలయం) గుంజపడుగు గ్రామం మంథని మండలం
12) శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం వకీల్ పల్లి (పన్నూర్ గ్రామం) రామగిరి మండలం
13) శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం మంథని (గ్రామం & మండలం)
14) శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ముస్యాల గ్రామం రామగిరి మండలం
15) మద్రిపాడు అభయాంజనేయ స్వామి దేవాలయం చిన్నఓదెల గ్రామం మంథని మండలం
16) శ్రీ బాలాంజనేయ స్వామి దేవాలయం మంథని (గ్రామం & మండలం)

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలో మంజూరైన దేవాలయాలు**

1) శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం కొత్తపల్లి గ్రామం కాటారం మండలం
2) శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం కుదురుపల్లి గ్రామం మహాదేవపూర్ మండలం
3) శ్రీ భూనీల సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయం ఒడిపిలవంచ గ్రామం కాటారం మండలం
4) శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం అంకుసాపూర్ గ్రామం కాటారం మండలం
5) శ్రీ హనుమాన్ సహిత శివ పంచాయతన్ దేవాలయం బొమ్మాపూర్ గ్రామం మహాదేవ్ పూర్ మండలం
6) శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం జగ్గయ్యపల్లి గ్రామం కాటారం మండలం
7) శ్రీ అలకేశ్వర స్వామి దేవాలయం ఎల్కేశ్వరం గ్రామం మహాదేవ్ పూర్ మండలం
8) శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం దామెరకుంట గ్రామం కాటారం మండలం

మంథని నియోజకవర్గంలో ధూప దీప నైవేద్యం పథకం కింద 24 దేవాలయాలకు మంజూరు కృషిచేసిన ఐటి మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ కు పెద్దపెల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు సంబంధించిన ధూప దీప నైవేద్య పథకం మంజూరైన గ్రామాల ప్రజలు, అర్చకులు, ప్రజా ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

# సమిష్టిగా రోడ్డు ప్రమాదాలను నియంత్రిద్దాం

- **ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి.**
- **ట్రాఫిక్ రూల్స్ వాహనదారులు, ప్రజలు పాటించాలి.**
- **పెద్ద ఎత్తున అవగాహన ప్రజలకు కల్పించాలి.**
- **జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం పోస్టర్ విడుదల చేసిన...**
- **జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లాలో సమిష్టిగా అందరం కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పిలుపునిచ్చారు.

ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ట్రాఫిక్ రూల్స్ పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

తన ఛాంబర్లో జాతీయ రోడ్డు మాసోత్సవం సందర్భంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రచురించబడిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలకు సంబంధించిన ఫ్లెక్సీ, పోస్టర్లు, కరపత్రాలను అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి ఒకటి నుంచి 31 వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం జరుగుతుందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు రవాణా శాఖ అధికారులు వివిధ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సామాజిక బాధ్యతగా ట్రాఫిక్ రూల్స్ అందరు పాటించేలా పెద్ద ఎత్తున అవేర్నెస్ తీసుకురావాలని పేర్కొన్నారు. ఇందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలల విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించాలని తద్వారా వారి తల్లిదండ్రులకు వివరించేలా చూడాలని చెప్పారు. ఇందుకు ప్రైవేట్ స్కూల్స్ యజమాన్యాలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.

నిర్లక్ష్యముగా, అతివేగము, డ్రంకన్ డ్రైవ్, మొబైల్ ఫోను మాట్లాడుతూ వాహనదారులు వాహనాలు నడపవద్దని సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంలో అధికారులు విద్యార్థులను విస్తృతంగా భాగస్వాములు చేయాలని పేర్కొన్నారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని బ్లాక్ స్పాట్స్ వద్ద తగిన ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఇందుకు రవాణా శాఖ పోలీస్ శాఖ సంయుక్తంగా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ లో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

వాహనాల్లో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకెళ్లాలని చెప్పారు. కండీషన్లో ఉన్న వాహనాలనే నడపాలన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్ డి ఓ వెంకటేష్, ఆర్ టి ఓ శ్రీనివాస్, ఏ.ఎం.వి.ఐ. వినోద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బాలికల కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ గా ఉష

**మంథని జనవరి 1 (డిడి 9 వార్త):**



మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎఫ్ ఏ సీ గా ప్రిన్సిపాల్ ఉష గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కళాశాలలో ప్రిన్సిపాల్ గా పనిచేసిన సయ్యద్ సలీం బుధవారం పదవి విరమణ పొందడంతో బాలుర కళాశాల ప్రిన్సిపాల్ కు ఇన్చార్జి బాధితులు అప్పగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఉషా మాట్లాడుతూ అధ్యాపకులు, సిబ్బంది సహకారంతో కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేస్తామన్నారు. అనంతరం అధ్యాపకులు, సిబ్బంది ప్రిన్సిపల్ ఉషను శాలువాతో ఘనంగా సన్మానించారు.



# బాధితురాలికి ఆర్థిక సాయం

**మంథని, జనవరి 1 (డిడి 9 వార్త):**

ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం లద్నాపూర్ గ్రామ సర్పంచ్ వనం రామచందర్ రావు రామిండ్ల దుర్గమ్మకు రూ.1,500 ఆర్థిక సాయం అందజేశారు. అలాగే ఆమె కంటి ఆపరేషన్ విషయంలో హాస్పిటల్ సిబ్బందితో మాట్లాడి అవసరమైన సహకారం అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అద్దూరి శ్రీకాంత్, గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు తోగరి చంద్రయ్య, సీనియర్ నాయకులు రామిండ్ల మనోహర్, పొట్ల శ్రీనివాస్, రామిండ్ల రాజేందర్, వేముల సత్యం, కరుపాక సదానందం పాల్గొన్నారు.



# మంథని ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు..

- **.రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

**మంథని జనవరి 1 (డిడి 9 వార్త):**

మంథని నియోజకవర్గ ప్రజలకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త సంవత్సరం ప్రతి కుటుంబానికి సుఖసంతోషాలు, ఆరోగ్యం, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న మంత్రి శ్రీధర్ బాబు, మంథని నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించడంలో, రైతులు, పేదల సంక్షేమంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని అన్నారు.

కొత్త సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో ఆశలు, ఆశయాలు నింపాలని, శాంతి-సామరస్యాలతో కలిసి ముందుకు సాగాలని మంత్రి శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు.



# శివసేనా - సేవా సమితి సభ్యుల రక్తదానం..!

**మంథని, జనవరి 1 (డిడి 9 వార్త);**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రం (సివిల్ హాస్పిటల్ ) లో బుధవారం కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన శివ సేనా సేవా సమితి మండల అధ్యక్షులు గన్నెవరపు రవి, సభ్యులు గుంపుల సతీష్ లు రక్తదానం చేశారు.

పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన దేవునూరి రాయమల్లమ్మ కు చెయ్యి విరిగింది. ఆమెకు రక్తం అవసరం ఉండగా సదరు బాధిత కుటుంబ సభ్యులు శివ సేనా సేవా సమితి అధ్యక్షులు రవిని సంప్రదించారు. ఈ నేపథ్యంలో శివ సేనా సేవా సమితి సభ్యులు రక్త దానం చేశారు. బాధిత కుటుంబ సభ్యులు శివసేన సేవా సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు. గురువారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, ఆర్ డి ఓ వెంకటేశ్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపి డి ఓ లు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తూ, పూల మొక్కలను, హాస్టల్ విద్యార్థుల ఉపయోగార్థం బుక్స్, దుప్పట్లు అందచేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

జిల్లా ప్రజలకు, అధికారులకు,సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రజల సహకారం కొనసాగాలని, జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు నడిపేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.

శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతరను అధికారులు విజయవంతం చేయాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించాలని అధికారులకు సూచించారు. నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరికీ ఆరోగ్యం, సుఖసంతోషాలు, శాంతి, సమృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఐక్యతతో ముందుకు సాగుతూ జిల్లా అబివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు.

ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ డాక్టర్ శబరీష్

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 1:**

గురువారం కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కలెక్టరేట్ లోని తన చాంబర్ లో రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 1, 2026 నుండి జనవరి 31, 2026 వరకు జాతీయ రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు 2026 నిర్వహించనున్నట్లు దీని యొక్క నేపథ్యం సీక్ సే సురక్ష టెక్నాలజీ సే పరివర్తన అని అందుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.రోడ్డు భద్రత వారోత్స కరపత్రాలను పంచడం బ్యానర్లను ఏర్పాటు చేయడం వాటిని జిల్లా కలెక్టర్ ఎస్పీ గార్ల చేతుల మీదుగా విడుదల చేయడం రోడ్డు భద్రత ప్రతిజ్ఞను చేయించడం జరుగుతుందని, పాఠశాల కూడళ్ళలో బ్యానర్లను పోస్టర్లను అంటించడం సీట్ బెల్ట్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, హెల్మెట్ ధరించడం దీనికి సంబంధించి పాఠశాల, కాలేజీల విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించడం కరపత్రాలను పంపిణీ చేయడం ఉల్లంఘించిన వారిపై చర్యలపై అవగాహన కల్పించడం 01.01.2026 నుండి 03.01.2026 వరకు జరుగుతుందని అన్నారు.




డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించడం, స్కూల్ బస్సుల భద్రతను పరీక్షించడం, విద్యార్థులచే వ్యాసరచన క్విజ్ పోటీలు వేగ నియంత్రణ మీద తనిఖీలు బైక్ ర్యాలీలు నిర్వహిస్తూ కరపత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని, పాదాచారుల భద్రత గురించి అవగాహన కల్పించడం పోలీసు రవాణా మరియు ఆర్ అండ్ బి అధికారులచే 04.01.2026 నుండి 10.01. 2026 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.అధికలోడు మరియు అధిక ప్రయాణికులతో వెళ్తున్న వాహనాలను తనిఖీలు చేయడం ఎన్ఎస్ఎస్/ఎన్ సి సి వాలంటీర్ల ను ర్యాలీలో పాల్గొని టాక్సీ, ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత ప్రయాణికుల భద్రత గురించి అవగాహన కల్పించడం ముగ్గుల పోటీలు నిర్వహించడం జిల్లాలో ఉన్న గ్రామాల్లో ఉత్తమ రోడ్డు భద్రతను పాటిస్తున్న ఒక గ్రామాన్ని ఎన్నుకోవడం సినిమా హాల్లో ప్రదర్శనలు చేయడం వాహనాల ఫిట్నెస్ మరియు పొల్యూషన్ పత్రాలను తనిఖీలు చేయడం 11.1.2026 నుండి 17. 1. 2026 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

విద్యార్థులచే పెయింటింగ్ పోటీలను నిర్వహించడం ఆర్టీసీ డ్రైవర్లకు రోడ్డు భద్రతలను అవగాహన కల్పించడం ప్రతి ఆర్టీవో ఆఫీస్ లో 15 నిమిషాలు ఆడియో మెసేజ్ ద్వారా రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించడం పాఠశాలల్లో వర్క్ షాప్స్ నాటకాల ద్వారా అవగాహన సైకిల్ ర్యాలీలు, ఎలక్ట్రిక్ వాహనాల ద్వారా పర్యావరణ భద్రతతో రోడ్డు భద్రత నిర్వహించడం జిల్లా రోడ్డు భద్రతా కమిటీ ద్వారా బ్లాక్ స్పాట్లను సరి చేయడం బస్టాండు ఆటో స్టాండ్లలో కరపత్రాలను పంపిణీ చేయడం పిల్లలచే రోడ్డు భద్రత గురించి ఆటపాటలతో అవగాహన కల్పించడం 18.1.26 నుండి 24.1.26 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

ప్రజా రవాణా భద్రత గురించి వాటికి సంబంధించిన ఆప్స్ గురించి ప్రమాదాలకు ప్రతి స్పందించడం రేడియం స్టిక్కర్స్ గురించి అవి లేని భారీ వాహనాల మీద తనిఖీలు ప్రథమ చికిత్స అత్యవసర ప్రమాదాలకు ప్రతిస్పందించడం వైద్యశాఖ, రెడ్ క్రాస్ వారిని భాగస్వాములను చేయడం మీడియా ద్వారా అవగాహన కల్పించడం నివేదికలను మీడియా ద్వారా తెలియపరచడం 25.1. 26 నుండి 30.1. 26 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.31.1.26 ఉత్తమ అధికారులను, వాలంటీర్లను, పాఠశాలలకు, డ్రైవర్లకు అవార్డులు పంపిణీ నెలవారి నివేదికలను జరిగిన కార్యక్రమాలను తెలియజేయడం జరుగుతుందని అన్నారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్టీవో జైపాల్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సాయిచరణ్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, పాల్గొన్నారు.

# సింగరేణి అద్దె భవనాల దందా

- **గుడ్ విల్ పేరిట లీజుకి ఇచ్చిన ఘనులు..**
- **నెలవారి అద్దె చెల్లింపులు అంతంత మాత్రమే..**
- **సింగరేణి ఆదాయానికి భారీగా గండి..**
- **నిర్లక్ష్యం నీడన యాజమాన్యం**



**మణుగూరు, జనవరి 1, డిడి9 వార్త**

మణుగూరు ఏరియా ప్రకాశవనం (పీవీ) కాలనీ ప్రాంతంలో రామాలయం ఎదుట ప్రక్కన గల కొన్ని సింగరేణి అద్దె భవనాలు అధికారుల నిర్లక్ష్యం వల్ల సింగరేణి ఆదాయానికి గండిపడుతుందని తెలుస్తోంది. నెలవారి కిరాయి చెల్లింపుల్లో అవకతకులు జరుగుతున్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కొన్ని భవనాలు సింగరేణికి సంబంధించినవి కాగా.! అదే ప్రాంతాల్లో కొందరు ప్రైవేటు వ్యక్తులు వేరే భవనాల నిర్మించుకొని వ్యాపారాలు నెరవేరుస్తున్నప్పటికీ సింగరేణి అధికారులు వాటి వైపుగా ఎందుకు కన్నెత్తి చూడడం లేదో అర్థం కాని పరిస్థితులు నెలకొన్నాయి. ఆ ప్రాంతంలో గల వెంకటేశ్వర స్వామి ఆలయం, రామాలయం, అయ్యప్ప స్వామి టెంపుల్ దగ్గర గల సుమారు 30 దుకాణాలను సంస్థ ఆధీనంలో ఉన్నాయి. వీటిని ఆలయ అభివృద్ధి కోసం కొందరికి కేటాయించడంతో వారు కాస్త సొంత పెత్తనాలు చలాయిస్తూ సంస్థకు భారీగా నష్టం తీసుకువస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పలుమార్లు ఈ విషయంలో కార్మిక సంఘాలు తెలియజేసినప్పటికీ అధికారులు చూసి చూడనట్లుగానే వ్యవహరించారని కార్మిక సంఘం నాయకులు చెప్పుకొస్తున్నారు. ఆలయాల అభివృద్ధికి కేటాయించాల్సిన సంస్థ సొమ్మును పక్కదారి పట్టిస్తూ కొందరు జేబులో వేసుకుంటున్నారని సమాచారం.

**టెండర్ ప్రక్రియకు గండం.. సింగరేణి అద్దె భవనాల్లో 'అధికార అలసత్వం'**

సింగరేణి కాలనీల్లో ఉన్న అద్దె భవనాల వ్యవహారం ప్రస్తుతం తీవ్రమైన విమర్శలకు లోనవుతోంది. గత కొన్నేళ్లుగా అద్దె భవనాలకు టెండర్ ప్రక్రియ చేపట్టక పోవడంతో, కొందరు వ్యక్తులు వాటిని సొంత ఇండ్లుగా మార్చుకుని అక్రమంగా ఆక్రమించుకుంటూ తిష్ట వేసిన పరిస్థితి నెలకొంది. అద్దె భవనాల్లోనే నివాసాలు ఏర్పాటు చేసుకొని, వ్యాపారాలు సాగిస్తున్నా అధికారులు పట్టించుకోక పోవడం వెనుక అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై కార్మిక సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. టెండర్ ప్రక్రియను పక్కన పెట్టడం వల్లే కొందరికే భవనాలు పరిమితం అవుతున్నాయని, ఇది ప్రత్యక్షంగా నిరుద్యోగ యువతకు, రిటైర్డ్ కార్మికులకు అన్యాయం చేసినట్లేనని నేతలు ఆరోపిస్తున్నారు. సరైన విధానంతో టెండర్లు పిలిస్తే ఎంతోమంది యువత చిన్న వ్యాపారాలు ప్రారంభించుకునే అవకాశం ఉందని వారు పేర్కొంటున్నారు. అదే విధంగా, సింగరేణికి ఉన్న ఆదాయ వనరులను సమర్థంగా వినియోగించు కోకపోవడం ద్వారా సంస్థే తనకే నష్టం చేసుకుంటోందని విమర్శలు వినిపిస్తున్నాయి. అద్దె భవనాల ద్వారా వచ్చే ఆదాయాన్ని పెంచుకునే అవకాశాన్ని వదులుకోవడం సంస్థ నిర్వహణలోని వైఫల్యాన్ని స్పష్టంగా చూపుతోందని కార్మిక నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. వెంటనే టెండర్లు పిలిచి అద్దె భవనాలను పారదర్శకంగా కేటాయించాలని, ప్రాధాన్యంగా నిరుద్యోగ యువతకు, రిటైర్డ్ సింగరేణి కార్మికులకు అవకాశం కల్పించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అలా చేస్తే సింగరేణికి ఆదాయం పెరగడమే కాకుండా, అనేక కుటుంబాలకు ఉపాధి మార్గం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, అక్రమ ఆక్రమణలను తొలగించి, టెండర్ విధానాన్ని అమలు చేయకపోతే ప్రజా ఆగ్రహం మరింత ఉధృతమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని కార్మిక సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

# నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లి విరియాలి

- **ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ**
- **ఘనంగా పుష్పలత జన్మదిన వేడుకలు**
- **నిరుపేద మహిళకు కుట్టు మిషన్ అందజేత**




**వైరా, జనవరి 1,డిడి9 వార్త :** నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లి విరియాలని డాక్టర్ కాప మురళీకృష్ణ ఆకాంక్షించారు.వైరాలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యురాలు పదిమల పుష్పలత జన్మదిన వేడుకలు సాయిబాబా మందిరంలో నూతన సంవత్సరంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిరుపేద మహిళ ఐదో వార్డుకు చెందిన కుల్సంబికి వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై. బుచ్చి రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా కుట్టు మిషన్ ను గురువారం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ జీవన ఉపాధి కోసం కుట్టు శిక్షణలో శిక్షణ పొందిన మహిళలను ఆదుకోవాలని ఉద్దేశంతో లయన్స్ క్లబ్ లో నుండి కుట్టు మిషన్లు గత నాలుగు సంవత్సరాలుగా అందిస్తున్నామని తెలిపారు. ప్రతి మహిళ సద్వినియోగంచేసుకొని కుటుంబ జీవనోపాధికి తోడ్పడాలని పేర్కొన్నారు. ఈ నూతన సంవత్సరం 2026లోకి గురువారం నాడు అడుగుపెడుతున్న లయన్స్ క్లబ్ కుటుంబ సభ్యులకు మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఏడాది కొత్త ఆశలు కొత్త కోరికలు కొత్త లక్ష్యాలు కొత్త ఆశయాలు కొత్త నిర్ణయాలు కొత్త వేడుకలు కొత్త ఉత్సాహంతో ప్రజలందరూ కలకాలం ఉండాలని వారు పేర్కొన్నారు. ఈ సంవత్సరం ఆనందాలు ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లి విరియాలని అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పదిమల పుష్పలత జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు క్లబ్బు మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీతఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వర రావు క్లబ్బు వైస్ ప్రెసిడెంట్ రంగా సత్యనారాయణ లయన్స్ క్లబ్ సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్,నల్లమోతు లక్ష్మీనారాయణ, సాయిబాబా మందిరం కమిటీ కోశాధికారి లగడపాటి బోస్, పాల్గొన్నారు.

# ఘనంగా భీమా కోరేగావ్ శౌర్య దివస్ వేడుకలు

- **భీమకొరెగావ్ అమరవీరుల స్ఫూర్తితో సమసమాజ నిర్మాణం చేయాలి**
- **అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి**
- **పెద్దపల్లి జిల్లా సమతా సైనిక్ దళ్ ప్రధాన కార్యదర్శి కొంతారి శ్రీనివాస్***

**మంథని జనవరి 1 (డిడి 9 వార్త):** సమతా సైనిక్ దళ్,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భీమా కోరేగావ్ శౌర్య దివస్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. సెక్రెటెట్ ఏరియా అంబేద్కర్ స్ఫూర్తి భవన్ నుంచి ట్యాంక్ బండ్ డా. బీఆర్ అంబేద్కర్, భీమా కోరేగావ్ శౌర్య స్తూపం వద్దకు కావత్ ర్యాలీ గా వెళ్ళి దివస్ వేడుకలు చేసుకోవడం జరిగింది. ఈ కావత్ ర్యాలీలో పెద్దపల్లి జిల్లా సమతా సైనిక్ దళ్ ప్రధాన కార్యదర్శి కొంతారి శ్రీనివాస్ , వారితో పలువురు నాయకులు పాల్గొని స్థూపానికి పూలు వేసి ఒక్కరికొక్కరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా కొంతారి శ్రీనివాస్ మాట్లాడుతూ..

1818 జనవరి 1 న భీమా కోరేగావ్ గ్రామంలో అంటరాని తనానికి వ్యతిరేకంగా,తమ అస్తిత్వం కోసం పేష్వ రాజుల 28 వేల సైన్యంతో కేవలం 500 మంది మహార్ బెటాలియన్ పోరాడి విజయ సాధించిన దివస్ ను భీమా కోరేగావ్ శౌర్య దివస్ గా జరుపుకోవటం మరియు ఈ కవాత్ లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. అందరం భీమకొరెగావ్ అమరవీరుల స్ఫూర్తితో డా.అంబేద్కర్ ఆలోచన ఆశయాలతో నడిచి అణగారిన నిరుపేద వర్గాలకు అండగా వుంటు ప్రతి గడప గడపకు బాబాసాహెబ్ ఐడియాలజీని పంచుతూ రాజ్యాంగంలో వున్న హక్కులను తెలుసుకొని బావి తరాలకు బాటలు వేస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ



ప్రతి ఒక్కరూ సమసమాజ స్థాపన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# అన్ని మతాల సారం ఒక్కటే: బీపీ నాయక్

- **నూతన సంవత్సర వేడుకల్లో బీపీ నాయక్**

**బోనకల్,జనవరి 01,(డీడీ9 వార్త):** నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా క్రైస్తవ సోదరా సోదరీమణుల ఏర్పాటు చేసిన పలు ప్రార్థనా కార్యక్రమంలో రాష్ట్ర యువ నాయకులు బీపీ నాయక్ పాల్గొన్నారు,క్రైస్తవ బంధువులు, మహిళలు, చిన్నారులు పలికిన అపూర్వ స్వాగతానికి ఆయన మంత్రముగ్ధులు ఐయ్యానని అన్నారు. ఈ పర్వదినాన అందరితో ఉల్లాసంగా గడిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రియమైన క్రైస్తవ సోదర సోదరీమణులారా,ముందుగా,ఈ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మీ అందరికీ హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు,క్రీస్తు ప్రభువు జననోత్సవం తర్వాత వచ్చే ఈ కొత్త సంవత్సరం,మీ అందరి జీవితాల్లో కొత్త ఆశలు, కొత్త ఆనందాలు, కొత్త విజయాలు సాధించాలని ఆకాంక్షించారు,మీరు ఏర్పాటు చేసిన ఈ ప్రార్థనా కార్యక్రమంలో పాల్గొనడం తనకు చాలా ఆనందంగా ఉందన్నారు.క్రైస్తవ సమాజం ఎల్లవేళలా ప్రేమ, శాంతి, సేవా గుణాలతో సమాజానికి ఆదర్శంగా నిలుస్తుంది. ప్రభువైన యేసుక్రీస్తు బోధలు - ప్రేమించు, క్షమించు, సహాయం చేయు - ఈ రోజుల్లో మరింత అవసరం.* మన రాష్ట్రంలో అన్ని మతాల వారు సామరస్యంగా జీవిస్తూ, ఒకరినొకరు గౌరవిస్తూ ముందుకు సాగాలి. అదే నిజమైన అభివృద్ధి, నిజమైన శాంతి.

ఈ 2026 సంవత్సరం మీ కుటుంబాలకు ఆరోగ్యం, ఐశ్వర్యం, సంతోషం కలిగించాలి. మీ చర్చిలు, సంఘాలు మరింత బలోపేతమై, సమాజ సేవలో ముందుంజలో ఉండాలి. యువత ఉత్సాహంతో, పెద్దల ఆశీర్వాదంతో మన రాష్ట్రం మరింత ఎదగాలి.

మరోసారి, మీ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు దేవుడు మీ



అందరినీ ఆశీర్వదించుగాక అని తన మనసులోని మాటలు పంచుకొని వారందరితో సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, ఆడపడుచులు,మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తాటి చెట్టు పైనుండి కింద పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

**డి డి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 1:** బయ్యారం మండల కేంద్రంలో తాడిచెట్టు పై నుండి మోకు జారి గురువారం గీత కార్మికుడు కింద పడి తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం కాకతీయ నగర్ కు చెందిన ఆకుల కనకయ్య (68) రోజు మాదిరిగానే కుప్పాల బండ సమీపంలో తాడిచెట్టు ఎక్కి కల్లు గీసే సందర్భంలో మోకుజారి కింద



పడి తీవ్ర గాయాలు కావడంతో 108 అంబులెన్సులో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.తన ఆరోగ్య పరిస్థితి పై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఇరు వర్గాల పార్టీ నాయకులు సంయనమం పాటించాలి

**మంథని జనవరి 1 (డిడి 9 వార్త):** మంథనిలో ప్రధాన పార్టీపైన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంయనమం పాటించాలని కాళేశ్వరం ముక్తేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ అవధాని మోహన్ శర్మ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంథనిలో ప్రధాన పార్టీ నాయకులు అసభ్య పదజాలం ఉపయోగించి మాట్లాడడం సమంజసం కాదని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు మరచి, అసహ్యంగా కార్యకర్తలు తిట్టుకోవడం సబబు కాదని ఆయన పేర్కొన్నారు. వ్యక్తి



గత దూషణలు మానాలని ఆయన తెలిపారు. ప్రజలు అన్ని విషయాల గమనిస్తున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రధాన పార్టీ నాయకులు ప్రజా సంక్షేమం పైన దృష్టి పెట్టాలని ఆయన హితవు పలికారు.

# ఐటీడీఏ పీఓ బి. రాహుల్‌కు డిడి ట్రైబల్ వెల్ఫేర్ సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు

- **టీజీడబ్ల్యూ నాన్-గెజిటెడ్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఐటీడీఏ పిఓ**

**భద్రాచలం, జనవరి 01 (డిడి9 వార్త)** 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి కార్యాలయ సిబ్బంది ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్‌ను ఐటీడీఏ కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాన్ గెజిటెడ్ అధికారుల బోధనేతర సిబ్బంది యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను సభ్యుల సమక్షంలో ఆవిష్కరించినట్లు డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీమతి కె. ప్రమీలాబాయ్, సీనియర్ అసిస్టెంట్లు ఎం. రామకృష్ణారెడ్డి, సి.హెచ్. వి. రమణమూర్తి, ఐ. నారాయణ, జూనియర్ అసిస్టెంట్లు జి. రంగయ్య, మబ్బు ప్రసాద్, ఈ. అశోక్ తదితర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు



## అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆది నారాయణ కలిసిన నారాయణపురం

- **ఉపసర్పంచ్ ఆకుల శీను..**



**అశ్వరావుపేట:( డిడి 9 వార్త)**

ది.01.01.2026 గండుగులపల్లిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే ఆదినారాయణ గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు పుష్పగుచ్చం అందించినారు చాలువా సత్కరించారు అలాగే గ్రామంలో ఉన్న సమస్యలు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లారు ఇటీవల ఎస్సీ కార్పొరేషన్ కింద పోసిన సిసి రోడ్లును, ఎస్సీ కాలనీలో వాటర్ ప్రాబ్లం గురించి ఎమ్మెల్యేగా దృష్టికి తీసుకువెళ్లిన ఉప సర్పంచ్ మరియు కాంగ్రెస్ అభిమానులు కార్యకర్తలు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు..

## డీఎస్పీని కలిసిన గ్రంథాలయ సంస్థ చైర్మన్

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**



రాష్ట్ర మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు

శౌర్య అవార్డు పొందిన డీఎస్పీ ఎన్. రవీందర్ ని కలిసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్

ములుగు జిల్లాలో డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న ఎన్ రవీందర్ కి స్టేట్ పోలీస్ డిపార్ట్మెంట్ నుండి ములుగు జిల్లాలో డిఎస్పీగా వారు చేస్తున్న విధులకు అభినందించి శౌర్య అవార్డు ఇవ్వడం జరిగింది

నూతన సంవత్సరంలో డీఎస్పీ రవీందర్ కి శౌర్య అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని ఈ రోజు వారి ములుగు డీఎస్పీ కార్యాలయం లో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ పల్లె జైపాల్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతనిప్పుల బిక్షపతి, బీసీ సెల్ అధికార ప్రతినిధి గంగ్రత్ జయాకర్, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ మర్రి రాజు యాదవ్,యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్,యూత్ నాయకులు ప్రభు, గూడెపు రాకేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లు పంచిన కాంగ్రెస్ నాయకుడు పర్స వెంకట గౌడ్ అనిత

**వైరా, జనవరి 1,డిడి 9న్యూస్ :**

కొత్త సంవత్సరం ప్రజల జీవితాల్లో ఆరోగ్యం, ఆనందం, విజయాలు, శాంతి నింపాలని ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరియాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్సా వెంకట్ గౌడ్ అనిత అన్నారు. 2026 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ మున్సిపాలిటీ లోని 3వార్డులో ప్రతి కుటుంబానికి వారు స్వీట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సురభి శీను,ఉయ్యూరి సత్యనారాయణ బాబు, తదితర వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## బంగారు పతకం సాధించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థిని శశికళ

- **ఘనంగా సన్మానించిన అధ్యాపక బృందం**



**బోనకల్,జనవరి 01,(డీడీ9 వార్త):**

అంతర్జాతీయ బాల్ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో అద్భుత ప్రతిభ కనబర్చిన బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థిని చాపలమడుగు శశికళ 2018 నుంచి 2020 వరకు బైపీసీ గ్రూపు నందు చదువుకొన్నది.చాపలమడుగు శశికళ అంతర్జాతీయ బాల్ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత జట్టు తరపున పాల్గొని బంగారు పతకం సాధించి దేశానికి గర్వకారణంగా నిలిచారు.బిహార్ రాష్ట్రంలో నిర్వహించిన ఈ అంతర్జాతీయ పోటీల్లో ఆమె అద్భుత ప్రతిభను కనబరిచి భారత్‌కు ఘనవిజయం అందించారు ,బంగారు పతకాన్ని కైవసం చేసుకున్న శశికళనీ కళాశాల ప్రిన్సిపల్ లింగమనేని నళిని శ్రీ శుభాకాంక్షలు తెలియజేశారు. బాల్ బాడ్మింటన్ క్రీడలో శిక్షణ పొందుతున్న శశికళ,చదువుతో పాటు క్రీడను సమన్వయంతో విజయం సాధించినట్లు గా కళాశాల సిబ్బంది తెలియజేశారు. తరువాత శశికళను కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.శశికళ మాట్లాడుతూ

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్నప్పుడు కళాశాల ప్రిన్సిపల్,అధ్యాపకులు ప్రోత్సాహంతో,నా తల్లిదండ్రులు చాపలమడుగు జగదీష్ (తండ్రి), చాపలమడుగు ఉమా (తల్లి)ప్రోత్సాహం,నా కోచ్ లింగయ్య అమరేశి శిక్షణ,అలాగే మా అసోసియేషన్ సెక్రటరీ శ్రీనివాస్ రావు బొంతు మార్గదర్శకత వల్లనే నేను ఈ స్థాయికి చేరుకోగలిగానని ఇన్నేళ్లుగా కలగన్న భారత జట్టులో ఆడాలనే కల ఇప్పుడు నెరవేరిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఏ రాజేంద్ర కుమార్,పమ్మి లక్ష్మీకాంతం,దొడ్డ పద్మావతి, ఉన్నం రామకృష్ణ,మొగలి రమేష్,సారా రాజేంద్ర, అంతోటి తిరుపతిరావు,గుండా ప్రీ కుమార్ రెడ్డి, ఆళ్లగడప మురళీకృష్ణ,సీనియర్ అసిస్టెంట్ షేక్ మదర్ సాహెబ్,విద్యార్థులు పాల్గొన్నారు.

## రామగుండంలో ముసాయిదా ఓటరు జాబితా విడుదల

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 01 (డిడి9 వార్త):**

రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ముసాయిదా ఓటరు జాబితాను అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ ప్రదర్శించారు. ముసాయిదా జాబితా ప్రకారం మొత్తం ఓటర్లు 1,82,976 మంది కాగా, పురుషులు 91,395, మహిళలు 91,551, ఇతరులు 30 మంది ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రజలు జాబితాను పరిశీలించి అభ్యంతరాలు ఉంటే నిర్ణీత గడువులో తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్, సెక్రటరీ ఉమామహేశ్వరరావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీహరి, టీపీఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, ఆర్ఓ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## జనవరి డెడ్ లైన్ లో పూర్తయెనా?!!

- **నిర్లక్షపునీడను వీడని పనులు,**
- **ఆర్ డబ్ల్యూ ఎస్ పనులైతె అద్వాన్నమె,,**
- **పెరుగుతున్న భక్తులరద్దీ,,**
- **మంత్రుల ఆదేశాలు గాలికొదిలెను ,,,**



**ఏటూరునాగారం క్రైం డిడి9 వార్త జనవరి 01**

మహజాతర సమీపిస్తుంది జనవరి 27 28 29 30 రోజులలో పండుగ నిర్వహనకు సిద్దంచేస్తున్నారు కోట్లరూపాయలతొ చేపట్టిన పనులు పూర్తయొందుకు మంత్రులు డెడ్ లైన్ పెడుతువస్తున్నారు, కాని అధికారులలొ ఏమాత్రం చలనంలేకుండా పోతుందీ, జనవరి 5 లోపలపూర్తి చేయాలనీ డెడ్ లైన్ విధించారు, కానీ అధికారులు మాత్రంనిర్లక్షాన్ని వీడటంలేదనె ఆరోపనలు వస్తున్నాయి, చాలామట్టుకు పనులు దెగ్గరపడ్డాయి కానీ అటువంటిపనులను ఇంకానిర్లక్షపు నీడలోనె ఉంచడం జరుగూతుంది, ఇదిలా ఉండగా జాతర సమీ పిస్తు న్న తరునంలొ భక్తులు భాగాపెరగడం ఊపిరిమెసలని విధంగా ఉన్నారు, రోడ్డుపనులు ఇంకా అసంపూర్తిగా నడుస్తున్నాయి, భక్తులకు ఆటంకంగా ఉంటున్నాయి,భక్తులు ఇబ్బందులు పడుతున్నారు అందరిచూపు పనులవైపునె ఉన్నాయి,

**ఊరట్టంకాజువె అంతెనా?**

భక్తులకు రవాణా కలా పించు ట కు జంపన్నవాగూపై నిర్మిస్తున్నకాజువె పనులు ఆంతె నా? అనెవిధంగా ఉన్నాయి, పనులు ముందుకు సాగకపోవడం అధికారుల పర్యవేక్షన లేకపోవడమె కారణమని తెలుస్తుంది, ఐటిడి ఏ కు ఇచ్చింది ఓకపని దానిని కూడ అధికారులు పట్టింపు లేక కాంట్రాక్టర్లు నిర్లక్షంగా చేస్తున్నారనె విమర్సలు వస్తున్నాయి,

# ఆర్‌జి–1 ఏరియాలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జీఎం డి. లలిత్ కుమార్

- **ఉద్యోగులకు ప్రమోషన్ ఆర్డర్లు, ఉత్పత్తి లక్ష్యాల సాధనకు పిలుపు**



**పెద్దపల్లి బ్యూరో, జనవరి 01(డిడి9 వార్త):**

నూతన సంవత్సరం 2026 సందర్భంగా సింగరేణి ఆర్‌జి-1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ ఉద్యోగులు, అధికారులు, యూనియన్ ప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్‌జి-1 ఏరియాలోని అన్ని గనులు, విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు సర్వీస్ లింక్ ప్రమోషన్ ఆర్డర్లతో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేశారు.

జీఎం డి. లలిత్ కుమార్ గోదావరిఖని సిఎం, జీడీకే-2 అండ్ 2ఏ, జీడీకే-1అండ్ 3, జీడీకే సిఎస్పీ, ఏరియా వర్క్‌షాప్, ఏరియా హాస్పిటల్‌తో పాటు జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని సందర్శించారు.

ఈ సందర్భంగా జీఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ... ఆర్‌జి-1 ఏరియా అధికారులు, ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు 2026 నూతన సంవత్సరాన్ని సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. కంపెనీ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తూ, భద్రతతో కూడిన ఉత్పత్తి సాధించాల్సిన అవసరం ఉందని సూచించారు. జీఎం కార్యాలయం అన్ని గనులకు మూలబిందువని, వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు సకాలంలో ఉత్సాహంగా విధులు నిర్వహిస్తూ కార్మికులకు సహకరించాలని తెలిపారు. అలాగే ఆరోగ్య పరిరక్షణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఉద్యోగులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, ఎస్‌వోటు జీఎం కే. చంద్రశేఖర్, ఏరియా ఇంజనీర్ కే. రామ్మోహన్, పర్సనల్ మేనేజర్ ఎం. రవీందర్ రెడ్డి, వేణు, శ్రావణ్ కుమార్, ఫిరోజ్ ఖాన్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏజీఎం పి. నాగేశ్వరావు, ఏజీఎం ఐఈడీ ఎ. ఆంజనేయులు, జీఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీ ఇ. రాజు, సీఎం ఓ ఏ ఐ ట్రెజరర్ ఎ. క్రాంతి కుమార్‌తో పాటు అన్ని శాఖాధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# అరైవ్–అలైవ్' ట్రాఫిక్ అవగాహన పోస్టర్ ఆవిష్కరణ

- **రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యం: సీపీ అంబర్ కిషోర్ ఝా**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 01(డిడి9 వార్త):**

రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యంగా చేపట్టిన 'అరైవ్-అలైవ్' కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ట్రాఫిక్ అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. జనవరి 1 నుంచి 31 వరకు రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్, అతివేగం, సిగ్నల్ జంపింగ్ వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ, ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని ప్రజలకు సీపీ సూచించారు.

# రామగుండం ఎన్‌టీపీసీలో నూతన సంవత్సర వేడుకలు

- **విజయాలు–అభివృద్ధికి నూతన సంవత్సరం దోహదపడాలని ఆకాంక్ష**



**పెద్దపల్లి బ్యూరో, జనవరి 01(డిడి9 వార్త):**

రామగుండం ఎన్‌టీపీసీలో నూతన సంవత్సరం 2026ను ఉత్సాహంగా స్వాగతించారు. ప్రాజెక్ట్ ప్రాంగణంలో నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ అండ్ టి) చందన్ కుమార్ సమంత కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీఎంలు, విభాగాధిపతులు (హెచ్‌ఓడి లు) పాల్గొన్నారు. ఈ సందర్భంగా చందన్ కుమార్ సమంత ఎన్‌టీపీసీ రామగుండం ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ అభివృద్ధి, ఉత్తమ పనితీరు దిశగా ఉద్యోగులు అందిస్తున్న సమిష్టి కృషిని ప్రశంసించారు. నూతన సంవత్సరం మరింత ఉత్సాహం, అభివృద్ధి, విజయాలతో నిండినదిగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలు స్నేహభావం, ఐక్యతను ప్రతిబింబిస్తూ, రాబోయే సంవత్సరానికి సానుకూల వాతావరణాన్ని నెలకొల్పాయి.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**భూపాలపల్లి జనవరి 1 ( డిడి 9 వార్త )**

జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను గురువారం నాడు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు నూతన సంవత్సరంలో ఆరోగ్యంతో, సుఖ సంతోషాల తో ఉండాలని ఆయన మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలకు జవాబు దారీతనంతోవ్యవహరించడమే పోలీస్ విధి అని పేర్కొంటూ, సీనియర్ అధికారులుగా ప్రజల అంచనాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. సమాజంలో మంచి, చెడు వ్యక్తులు ఉన్నప్పటికీ, నిర్దోషులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బంది పెట్టకుండా చట్టబద్ధంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లు ఎదురైనా, వాటిని సమర్థంగా అధిగమించడంలో సిబ్బంది అందరూ సమష్టిగా సహకరించారని ప్రశంసించారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా టీమ్ వర్క్‌తో, ఒక కుటుంబంలా ఐక్యతతో, పూర్తి కమిట్‌మెంట్ తో విధులు నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, వర్టికల్ డీఎస్పీ నారాయణ, సీఐలు, ఆర్ఐలు, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, డీపీఓ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



# పిల్లల మధ్యల నూతన సంవత్సర వేడుకలు నిర్వహించిన టీచర్ పెండ్యాల విమల

**అంతర్గం పాలకుర్తి రిపోర్టర్ డిడి 09 వార్త**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మురుమూరు గ్రామంలోని ఆదర్శ మోడల్ అంగన్వాడి కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలు జరిపించిన అంగన్వాడి టీచర్ పెండాల విమల. ముఖ్యఅతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ మగిడి స్వరూప శ్రీనివాస్ ప్రతి ఏటా కులమతాలకతీతంగా అంగన్వాడి కేంద్రంలో సాంప్రదాయబద్ధంగా పండుగలను నిర్వహించుకోవడం జరుగుతుంది దీనిలో భాగంగానే, తల్లులు,కమిటీ సభ్యుల మధ్య నూతన సంవత్సర వేడుకలను కేక్ కట్ చేసి పిల్లల మధ్యల ఈ వేడుకలను నిర్వహించడం జరిగిందని టీచర్ పెండ్యాల తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మగ్గిడి స్వరూప శ్రీనివాస్, టీచర్ పెండాల విమల, ప్రీ స్కూల్ పిల్లలు, తల్లులు, గర్భిణీలు, బాలింతలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.





# వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

**జనవరి 01 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం బెస్తగూడం గ్రామపంచాయతీ పరిధిలోని కమ్మరిగూడెం గ్రామంలో గురువారం 30 మంది వృద్ధులకు మరికాల చర్చి పాస్టర్ జారి ముత్తయ్య దుప్పట్లు పంపిణీ చేశారు. చలి తట్టుకోలేక వృద్ధులు అనేక ఇబ్బందులతో పాటు, నిద్రలేమితో బాధపడుతున్నారని తెలుసుకొని గ్రామంలోని 30 మంది పేద వృద్ధులకు కమ్మరిగూడెం చర్చి ప్రాంగణంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ మేరకు గ్రామస్తులు, వృద్ధులు, చర్చి పాస్టర్ జారీ ముత్తయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

# పైపులు పగిలి వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీళ్లు

- **రోజులు గడుస్తున్న పట్టించుకోని అధికారులు**

**బోనకల్,జనవరి 01,(డీడీ9 వార్త):**
మండల పరిధిలోని కలకోట గ్రామపంచాయతీ పరిధిలోని రాళ్ల వాగు ప్రక్కన ఉన్న మిషన్ భగీరథ పైపులు లీకై గత కొన్ని రోజులుగా ఆ లైన్ ద్వారా వెళ్లే గ్రామాలకు నీటి సరఫరా సరిగా లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే దీనిపై ఆర్డబ్ల్యూ డీఈఈ స్పందించి పైపులు మరమ్మతులు చేసి ప్రజలకు నీళ్లు సరఫరా ఇబ్బంది లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.







# హిందువులపై దాడులకు నిరసన

**మహాదేవపూర్ జనవరి 1 (డిడి 9వార్త)**
బంగ్లాదేశ్ లోని హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో గురువారం నాడు మహాదేవపూర్ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. విశ్వాహిందుపరిషత్ జిల్లా అధ్యక్షుడు బింబిరి దేవరావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హిందువు లపై దాడులు జరుగుతుంటే చూస్తూ ఊరుకోలేమని హెచ్చరించారు. బంగ్లాదేశ్ లొ హిందువులపై జరుగుతున్న దాడులు ఆపాలని నినదించారు,అలాగే హిందువులు అంతా ఐక్యంగా ఉండాలని,హిందువుల జోలికి, హిందూదేవాలయాల, జోలికి ఏవరైనా వస్తే తప్పకుండ ఐకమత్యంతో పోరాడాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలొ బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాం, వరంగల్ మహానగర అధ్యక్షుడు జైపాల్ రెడ్డీ, విహెచ్ పి జిల్లా కార్యదర్శి మధుసూదన్, బజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ శ్యామ్ లాల్, బీజేపీ, ఏబీవీపీ, బజరంగ్ దళ్ హిందూ సంఘాల కార్యకర్తలు, పాల్గొన్నారు,

# కలెక్టర్, ఎస్పీ లకు కోట శుభాకాంక్షలు

**భూపాలపల్లి జనవరి 1 ( డిడి 9 వార్త )**
జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్‌లను గురువారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మెంగని అశోక్, తదితరులు ఉన్నారు.



# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**భూపాలపల్లి జనవరి 1 (డిడి 9వార్త )**
జిల్లా అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలంటే అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారులు, నాలుగో తరగతి సిబ్బంది, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అధికారి స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని అభివృద్ధి పను లను వేగవంతం చేయాలని, ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని ఆయన స్పష్టం చేశారు.నూతన సంవత్సర శుభాకాంక్షల సందర్భంగా బొకేలు, పుష్పగుచ్చాలకన్నా విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, పరీక్ష ప్యాడ్లు అందించాలన్న తన పిలుపుకు స్పందించిన వారందరినీ కలెక్టర్ అభినందించారు. ఈ ఆలోచన సామాజిక బాధ్యతను ప్రతిబింబించడమే కాకుండా విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడుతుందని తెలిపారు.సంకల్పం, సేవా భావం, సమన్వయం ఇవే మన జిల్లా పురోగతికి మూల స్తంభాలని పేర్కొంటూ, నూతన సంవత్సరం జిల్లా అభివృద్ధికి మైలురాయిగా నిలవాలని ఆకాంక్షించారు.



# మేడారంశిల్పకళకు,,కామారం రూపకల్పన,,!!

- **మైపతి అరుణ్ కృషి ఎనలేనిదని ,అందరు అభినందన,,**
- **ఎనిమిది రాష్టాలలొ రీసెర్చిటీమ్ పర్యటించి కనిపెట్టి,,**
- **ఆదివాసిమూలాలను కామరం యువకులు కష్టపడి కనిపెట్టి,**
- **యూనివర్సిటీ టీమ్ కష్టం ఫలితమె మేడారం శిల్పకళ,,,**
- **డాక్టర్ మైపతి అరుణ్ టీమ్ లీడర్ గా నేతృత్వం,,**
- **సి ,ఎం ,,మంత్రిదృష్టిలొఈఆదివాసి మూలాలు పడే,,,**
- **పదేండ్ల పరిశోదనలొగొట్టు,గోత్ర లు పుట్టుక పూర్వోత్రాలు,,,**
- **ఆళ్లగడ్డ శిల్పులకు కామారం పరిశోధన టీమ్ హెల్పింగ్ ,**



**ఏటూరునాగారం క్రైం డిడి9 వార్త జనవరి 01**
మహజాతరకు ఆదివాసి మూలాలుగా శిల్పకళను సంప్రదాయాన్ని అద్దం పట్టెవిధంగా రూపొందించారు, ఆశిల్పకళకు మూలాదరమైన కామారం రిసెర్చి టీమ్ కృషి ఉంది మైపతి అరుణ్ ఆద్వర్యంలొ కాకతీయి, ఉస్మానియ రిసెర్చి యువకులు పదేండ్లుగా కష్టపడిన ఫలితం కనిపిస్తుంది, ఎన్నోరాష్టాలు పర్యటించి పరశీలించి ఆదీవాసుల సంస్రూృతి, సంప్రదాయం గొట్టు గోత్రాలు, పుట్టు పూర్వోత్రాలు తాళపత్రగ్రంథాలను పరశీలించి వొలుగులోకి తెచ్చారు, మేడారంలోని సమ్మక్క సారలమ్మ గోవిందరాజు పగిడిద్దరాజు గద్దెలను కొత్తగా నిర్మించారు ఈగద్దెలకు నిర్మించిన స్తంబాలపై పైనతెలుపినవి చెక్కబడినవి, ఈవిషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు పరశీలనచేసి ఆళ్లగడ్డ శిల్పకళానిర్వహకులకు ఈవిషయం చెప్పి వాటిని వాల్లకుపోటోల రూపంలొ ఇచ్చారు ద్వజస్తంబాలు, కట్టడాలపై చిత్ర లేఖనం గా చెక్కారు,

**ఆదివాసి సంస్రృతి అద్దం పట్టినట్లు,,!!**
కామారం మహిపతి అరుణ్ నేత్రుత్వంలొ కామారం రిసెర్చివిద్యార్థులు కృషంగా రాళ్లపై కనుపిస్తుంది, ఎంతొ అద్భుతంగా కనుపిస్తున్నాయి సంస్రృతి,బతుకుదెరువు ఉట్టిపడెలా ఉన్నాయి, ఆదివాసీల మూలాదారం ఎంతగొప్పగా ఉందొ ఆ పాలరాతిపై దర్సనమిస్తున్నాయి, భక్తులు, ప్రముఖులు, ముఖ్యులు పొరుగు రాష్టాలు, ప్రపంచదేశాల నుంచివచ్చిన మేథావులు సైతం సైంటిస్టులు ఆశ్చపోతున్నారు దీనివెనుక ఎంతకష్టం దాగి ఉందొ ఉంటున్నారు డాక్టర్ మహిపతి అరుణ్ ,ఆ యూనిట్ విద్యార్థులను చూస్తెబాగుంటుందని సూచించారు, కామారం రిసెర్చి టీమ్ కృషి ఉంది మైపతి అరుణ్ ఆద్వర్యంలొ కాకతీయి, ఉస్మానియ రిసెర్చి యువకులు పదేండ్లుగా కష్టపడిన ఫలితం కనిపిస్తుంది, ఎన్నోరాష్టాలు పర్యటించి పరశీలించి ఆదీవాసుల సంస్రూృతి, సంప్రదాయం గొట్టు గోత్రాలు, పుట్టు పూర్వోత్రాలు తాళపత్రగ్రంథాలను పరశీలించి వొలుగులోకి తెచ్చారు, మేడారంలోని సమ్మక్క సారలమ్మ గోవిందరాజు పగిడిద్దరాజు గద్దెలను కొత్తగా నిర్మించారు ఈగద్దెలకు నిర్మించిన స్తంబాలపై పైనతెలుపినవి చెక్కబడినవి, ఈవిషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు పరశీలనచేసి ఆళ్లగడ్డ శిల్పకళానిర్వహకులకు ఈవిషయం చెప్పి వాటిని వాల్లకుపోటోల రూపంలొ ఇచ్చారు ద్వజస్తంబాలు, కట్టడాలపై చిత్ర లేఖనం గా చెక్కారు,

# తన స్టైలే వేరు.. భద్రాచలం 'డైనమిక్' సీఐ నాగరాజు

- **కూల్ అండ్ కామ్.. కానీ విధుల్లో మాత్రం 'సింగం'..**
- **నేరగాళ్లకు సింహస్వప్నం... బాధితులకు భరోసా.. సీఐ నాగరాజు ప్రత్యేక శైలి**

**భద్రాచలం జనవరి (డిడి9 వార్త)**
పోలీస్ డ్రెస్ వేస్తే లాఠీ ఝుళిపించడం ఒక ఎత్తు.. కానీ శాంతంగా ఉంటూనే శాంతిభద్రతలను అదుపులో ఉంచడం మరో ఎత్తు. ఆ రెండో కోవకే చెందుతారు భద్రాచలం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు. ఆయన బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి భద్రాచలం పోలీసింగ్‌లో సరికొత్త మార్పులు చోటుచేసుకున్నాయి.

సిఐ నాగరాజు మార్క్ పోలీసింగ్.. ఆరు నెలల్లోనే మార్పు
కేవలం ఆరు నెలల స్వల్ప కాలంలోనే భద్రాచలం పట్టణంలో తనదైన ముద్ర వేశారు సీఐ నాగరాజు. సాధారణంగా పోలీస్ స్టేషన్ అంటే భయపడే సామాన్యులకు, "మేమున్నాం" అనే నమ్మకాన్ని కల్పించారు. చిన్న సమస్య వచ్చినా, పెద్ద వివాదమైనా ఆయన డీల్ చేసే విధానం ప్రత్యేకం. "కర్ర విరగకూడదు.. పాము చావకూడదు" అన్న చందంగా అత్యంత చాకచక్యంగా వివాదాలను పరిష్కరించడం ఆయన శైలి.

**నియమబద్ధత - నిబద్ధత**
ప్రభుత్వ నిబంధనలను, ఉన్నతాధికారుల ఆదేశాలను అక్షరాలా పాటిస్తూ.. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. చట్టం ముందు అందరూ సమానమే అన్న సూత్రాన్ని పాటిస్తూ, సామాన్యుడి నుంచి ప్రముఖుల వరకు ఒకే విధమైన న్యాయం అందిస్తూ పోలీస్ శాఖపై ప్రజల్లో గౌరవాన్ని పెంచారు.

**శాంతి భద్రతలకు కేరాఫ్ అడ్రస్**
నేరాల నియంత్రణలో కఠినంగా వ్యవహరిస్తూనే, మరోవైపు 'ఫ్రెండ్లీ పోలీసింగ్' ద్వారా ప్రజలతో మమేకమవుతున్నారు. ముందస్తు నివారణ చర్యలు చేపట్టడంలో ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు భద్రాచలంలో ప్రశాంత వాతావరణానికి కారణమవుతున్నాయి.
విధి నిర్వహణలో నిరంతరం శ్రమిస్తూ,



ప్రజల భద్రతను కాపాడటమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న సీఐ నాగరాజు పుట్టినరోజు సందర్భంగా.. భద్రాచలం పట్టణ ప్రజలు మరియు వివిధ వర్గాల ప్రముఖులు ఆయనకు పెద్ద ఎత్తున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.